ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★

Regd. A-389.

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

110778

సంపుటి 4 : సంచిక 48 * సికిందరాబాద్ 20-11-1963 బుధవారం * 6 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 24-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

కార్యాలయ [illegible] అంగుళం [illegible]	రు. 4-00
కంట్రాక్టు 100 అంగు 12 నెలలకు	„ 3-00
కంపెనీలు నెలవారీ, కేటగిరీ ప్రకటనలు	„ 6-00
కంపెనీ అర్ధవార్షిక బ్యాలెన్సులు	„ 4-00

కేంద్ర విద్యా మంత్రిగా శ్రీ ఛాగ్లా నియామకం

భక్తదర్శన్‌కు ఉపమంత్రి పదవి; థామస్‌కు స్టేట్ మంత్రి హోదా

కబీర్‌కు పెట్రోలియం, కెమికల్స్, శ్రీ సుబ్రహ్మణ్యానికి గనులు, ఇంధన, భారీఇంజనీరింగ్ శాఖలు

రాష్ట్రపతి కార్యాలయం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 19 (పి. టి. ఐ)

శ్రీ మహమ్మదలీ కరీమ్ చాగ్లాను కేంద్రమంత్రిగా నియమించినట్టు నేడు ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

68 సంవత్సరాల వయస్సుగల శ్రీ చాగ్లా బ్రిటన్‌లో భారత హైకమిషనర్‌గా వ్యవహరించిన విషయం పాఠకులకు విదితమే.

ఆహార, వ్యవసాయ శాఖ డిప్యూటీ మంత్రిగా ఎం. థామస్ ఆదేశానుసారం స్టేట్ మంత్రిగా ప్రమోట్ చేశారు.

ఉత్తరప్రదేశ్ నుండి ఎన్నికయిన లోకసభ సభ్యుడు శ్రీ భక్తదర్శన్ ఉపమంత్రిగా నియామమయారు

ఈ నియామకాలను పార్లమెంటు రాష్ట్రపతి నిలయంనుండి నేటి సాయంత్రం పత్రికాప్రకటన వెలువడింది

శ్రీ చాగ్లా నియామకంతో నెహ్రూనాయకత్వాన కేంద్రమంత్రివర్గ సభ్యులసంఖ్య 16కు పెరిగింది. కేంద్ర విద్యాశాఖను ఆయన నిర్వహిస్తారు

ఇంతవరకూ శ్రీహుమాయున్ కబీర్ నిర్వహించిన వైజ్ఞానిక పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల బాధ్యతలను కూడా శ్రీ చాగ్లా స్వీకరిస్తారు.

పెట్రోలియమ్, కెమికల్స్ అనే కొత్త మంత్రిత్వ శాఖను శ్రీ కబీర్ నిర్వహిస్తారు

ఇంతవరకూ ఉక్కు, భారీపరిశ్రమలశాఖ మంత్రిగా వ్యవహరించిన శ్రీ సి సుబ్రహ్మణ్యం ఇప్పుడు ఉక్కు, గనులు, భారీ ఇంజనీరింగ్ శాఖ మంత్రిగా నియుక్తులైనారు.

గనులు, ఇంధన శాఖలో స్టేట్ మంత్రిగా వ్యవహరిస్తున్న శ్రీ జి. వి అయ్యర్ ఇకమీదట పెట్రోలియం, కెమికల్స్ శాఖలో స్టేట్ మంత్రిగా కొనసాగుతారని తెలుస్తున్నది

విద్యాశాఖ ఉపమంత్రిగా శ్రీ భక్తదర్శన్ వ్యవహరిస్తారు కేంద్ర మంత్రివర్గంలో కొత్తగా ప్రవేశించిన శ్రీయుతులు చాగ్లా భక్తదర్శన్ ఉభయులూ త్వరలో పార్లమెంటు సభ్యులవుతారు.

తమకు కేటాయించిన కొత్తశాఖల బాధ్యత స్వీకరించిన వెంటనే శ్రీయుతులు కబీర్, సుబ్రహ్మణ్య ఉభయులూ నూతన బాధ్యతలను స్వీకరిస్తారు.

పునర్వ్యవస్థీకరించిన పెట్రోలియం కెమికల్స్ మంత్రిత్వశాఖలో పెట్రోలియం, కెమికల్స్ అనే రెండు విభాగాలు ఉంటాయి

ప్రస్తుతం ఉన్న గనులు, ఇంధనశాఖ విభజన జరుగుతుంది. దీనిలో కొంత భాగం పెట్రోలియం కెమికల్స్ శాఖ క్రిందకు గనులు లోహాలకు సంబంధించిన భాగం గనులు, ఉక్కు, భారీ ఇంజనీరింగ్ శాఖ క్రిందకు వస్తాయి.

రెండు మంత్రిత్వశాఖలు నిర్వహించవలసిన బాధ్యతలను వివరిస్తూ రాష్ట్రపతి రేపు ఉత్తర్వు జారీ చేయవచ్చని భావిస్తున్నారు

ఇంతకు మునుపు వరకూ బ్రిటన్‌లో భారత హైకమిషనర్ గానూ, లోగడ బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగానూ వ్యవహరించిన శ్రీ చాగ్లా కేంద్రమంత్రిగా నియామకమవుతారని చాలా కాలంగా భావిస్తున్న విషయం పాఠకులకు విదితమే కేంద్ర మంత్రి వర్గంలో మరో నూతన సభ్యుడైన శ్రీ భక్తదర్శన్ 1952 నుండి లోక్‌సభ సభ్యులుగా ఉన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల వేజ్‌బోర్డు సభ్యులుగా ఆయనను ఇటీవల నియుక్తులైనారు. ఈ భాధ్యతలను ఇక ఆయన నిర్వహించలేకపోవచ్చు. అందువల్ల ఆయన స్థానంలో వేజ్‌బోర్డుకు మరొక సభ్యుని నియమించే అవకాశం ఉన్నది.

ప్రధాని సలహాపై రాష్ట్రపతి ఈ నూతన నియామకాలు చేసినట్టు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఛాగ్లా జీవిత సంగ్రహం

శ్రీ మహమ్మదలీ కరీమ్ చాగ్లా 1900 సెప్టెంబరు 13వ తేదీన జన్మించారు. బొంబాయి పాఠశాల, కళాశాలలోనూ ఆక్స్‌ఫర్డ్ కళాశాలలోనూ విద్యనభ్యసించారు. బొంబాయిలోని ప్రభుత్వ లా కళాశాలలో 1927 నుండి 1930 వరకు ప్రొఫెసర్ గా పనిచేసారు.

బొంబాయి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైనారు. 1947 ఆగస్టు 15వ తేదీ మూర్తి పదవి స్వీకరించారు. 1958 వరకూ ఆపదవి నిర్వహించారు

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి న్యాయ భారత ప్రతినిధిగా 1946లో ఆయన హాజరయారు. 1947లో బొంబాయి యూనివర్శిటి వైస్ ఛాన్సెలర్ గా ఆయన పని చేసారు.

హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానంలో తాత్కాలిక జడ్జిగా 1957లో ఆయన నియామకమయ్యారు.

1958 అక్టోబరునుండి డిశంబరువరకూ బొంబాయి గవర్నర్ గా పనిచేశారు.

(మిగతా 6వ పేజీలో)

షేక్ అబ్దుల్లాను విడుదల చేయాలని 50 మంది యం. పి. ల సమష్టి లేఖ

న్యూఢిల్లీ, నవంబర్ 19 (పి టి.ఐ.)

కాశ్మీర్ మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లాను విడుదలచేయ్యాలని కోరుతూ యాభై మంది పార్లమెంటు సభ్యులు పంపించిన సమిష్టి లేఖ అందినదని, రాజ్యసభలో శ్రీ ఎ. బి వాజ్‌పాయి ప్రధాని మంత్రి శ్రీ నెహ్రూ చెప్పారు.

దీనిపై యింకా ఒక నిర్ణయం తీసుకోలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈనెల 18న చిత్తరంజన్ ఫ్యాక్టరీలో తయారైన తొలి ఎలక్ట్రిక్ లైటింజన్‌ను ప్రధానినెహ్రూ విడుదల చేసినప్పటి దృశ్యం

'ఏస్థాయిలో చర్చలనైనా సిద్ధమే'

తూర్పు-పాకిస్తాన్‌తో సరిహద్దు వివాదాల పరిష్కారంపై నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ నవంబర్ 19

తూర్పు పాకిస్తాన్ సరిహద్దు తగాదాలను పరిష్కరించు కోవడానికై ఏ స్థాయిలోనైనా పాకిస్తాన్‌తో చర్చలు జరపడానికి ఇండియా పూర్తిగా సిద్ధంగా ఉన్నదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో తెలిపారు

అంతకు ముందు శ్రీమతి లక్ష్మీమీనన్ అస్సామ్‌లోని కరీంగంజ్ జిల్లాలోని దుమదారి ప్రాంతంలో సగానికిపైగా పాకీ సేనలు ఆక్రమించుకొన్నట్టు వార్తల ద్వారా తెలుస్తున్నదని శ్రీ సీతారామ్ జయపూరికి తెలిపారు.

ఉద్యోగుల బహిష్కరణకు ప్రతీకారమే కారణం

పాకిస్తాన్ చర్యపై లోక్‌సభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 19

కరాచీలో భారత హైకమిషన్ ఉద్యోగులు ముగ్గురిని పాకిస్తాన్ బహిష్కరించడానికి కారణం ప్రతిచర్యతీసుకోవాలనేఉద్దేశమేననీ మన ఉద్యోగులు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొన్నారనడానికి ఆధారమేమీలేదనీ, ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు.

మన హైకమిషన్ ఉద్యోగులు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొన్నట్టు కనుగొనడంవల్ల వారిని బహిష్కరించ లేదని ప్రధాని స్పష్టీకరించారు. ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ యస్. యమ్. తెనర్జీ ప్రవేశపెట్టిన ఒక కాల్ అటెన్షన్ తీర్మానాన్ని పురస్కరించుకొని ఒక ప్రకటన చేస్తూ శ్రీ నెహ్రూ పై విధంగా స్పష్టీకరించారు.

ఢిల్లీలోని పాక్ హైకమిషన్ సలహాదారును, మరి ముగ్గురిని తమ దేశానికి రప్పించుకోవలసిందిగా గత సెప్టెంబర్ నెలలో భారత ప్రభుత్వం పాకిస్తాన్‌ను కోరవలసి వచ్చిందని, ఆ తరువాత అందుకు ప్రతి చర్యగా పాకిస్తాన్ భారత ఉద్యోగులను బహిష్కరించడం జరిగిందనీ శ్రీ నెహ్రూ వివరించారు.

"ఈ సంఘటన జరిగిన తరువాత, మొన్న మొన్ననే ఇటీవల, బి. కె. భట్టాచార్య అనే భారత ఉద్యోగిని, పాక్ హైకమిషన్‌లోని మజీద్ అనే ఒక డ్రైవరును అరెస్టుచేయడం జరిగింది. ఈ అరెస్టులు జరిగినవెంటనే పాక్ ప్రభుత్వం ఢిల్లీలోని భారత హైకమిషన్ ఉద్యోగులు ముగ్గురిని బహిష్కరించి ప్రతిచర్య గైకొన్నదని" నెహ్రూ వివరించారు.

అలీన రాజ్యాల సభకు ఇండియా సుముఖత

రాజ్యసభలో శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 19

వచ్చే పదాదిలో అలీనరాజ్యాల మహాసభ ఏర్పాటు చేయడాన్ని ఇండియా హర్షిస్తున్నదని ఈ మహాసభలో ఇండియా సంతోషపూర్వకంగా పాల్గొనగలదని, శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు రాజ్యసభలో అన్నారు.

బస్తర్ మాజీ పరిపాలకుని అరెస్టు

భోపాల్, నవంబర్ 19 (పి.టి.ఐ.)

మధ్యప్రదేశ్‌లో పదవీ భ్రష్టుడైన బస్తర్ మహారాజు శ్రీ ప్రవీర్ చంద్ర భంజ్ దేవ్‌ను యివ్వాళ ఉదయం భారత శిక్షాస్మృతి 307 నిబంధన క్రింద (హత్యాప్రయత్నమునకై) అరెస్టు చేసినట్టు యివ్వాళ యిక్కడికి చేరిన అధికార వార్తలవల్ల తెలుస్తోంది.

క్రిందటి ఆదివారంనాడు మోతీలాల్ అనే రిక్షాడ్రైవర్‌ను భారత శిక్షాస్మృతి 326 నిబంధన క్రింద ప్రమాదకరంగా గాయపరచినందుకు పోలీసు శాఖకు రాఖలు చేసిన ఫిర్యాదుపైన బస్తర్ జిల్లా ముఖ్యపట్టణమైన జగదల్‌పూర్‌లో పోలీసులు జరిపిన విచారణ సందర్భంలో పై అరెస్టు జరిగింది. శ్రీ భంజ్ దేవ్, ఖడ్గంతో మోతీలాల్ ఎడమ చేతిని నరికివేసినట్టు, మోతీలాల్ ఆరోపిస్తూ ఫిర్యాదు చేశాడు.

శ్రీ భంజ్ దేవ్ అరెస్టుకు కారణమైన సంఘటనను గురించిన పూర్తి వివరాలు యింకా రాష్ట్ర రాజధానికి చేరలేదు. బస్తర్ మాజీమహారాజు, దీపావళి సందర్భంలో పేదలకు దానం చేస్తూవుండగా అకస్మాత్తుగా కోపోద్రిక్తుడై ఖడ్గంతో మోతీలాల్ చేతిని ఖండించినట్లుగా తెలిపేయబడింది. మోతీలాల్‌ను వైద్యశాలలో చేర్చారు. ఈసంఘటన రాజప్రాసాదం ఎదుట జరిగింది.

శ్రీ భంజ్ దేవ్ ఆవేశక ఖడ్గాన్ని పోలీసులకు స్వాధీనపరచినట్లు తెలుస్తోంది.

పంచాయతీ రాజ్య పాలనా సంస్కరణకు ఉన్నతాధికార సంఘం

సెలెక్ట్ కమిటి నివేదికను అసెంబ్లీ పరిశీలనకు సమర్పిస్తూ మంత్రి చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 19

రాష్ట్రంలోని పంచాయతీసమితి బ్లాకులను పునర్విభజించేనిమిత్తం గ్రామ, తాలూకా జిల్లా స్థాయిలలో పరిపాలనా సంస్కరణలను గూర్చించే నిమిత్తం, ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ప్రణాళికా మంత్రి శ్రీ చెన్నారెడ్డి నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ బిల్లుపై సంయుక్త పరిశీలన సంఘం నివేదికను అసెంబ్లీకి పరిశీలనార్థం సమర్పిస్తూ శ్రీ చెన్నారెడ్డి పై విషయాన్ని వెల్లడించారు ఈ ఉన్నతాధికార సంఘానికి చీఫ్ సెక్రటరీఅధ్యక్షులుగా ఉండగలరని. ఆర్థికశాఖ కార్యదర్శి, పంచాయతీరాజ్యశాఖ కార్యదర్శి, పంచాయతీరాజ్ మండలి చైర్మన్ ఈ సంఘంలో సభ్యులుగా ఉండగలరని మంత్రి వివరించారు. కొందరు అధికారేతర సభ్యులకుకూడా ఈ సంఘంలో స్థానం కల్పించాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య చేసిన సూచనకు సమాధానమిస్తూ, ప్రస్తుత దశలో ఈ సంఘాన్ని విస్తరించడం సముచితం కాదని శ్రీ చెన్నారెడ్డిఅన్నారు. అధికారేతరులు తమ అభిప్రాయాలకు స్వేచ్ఛగా కమిటికి తెలుపుతూవచ్చునని ఆయన అన్నారు. ఈ కమిటి తన నివేదికను అందచేసిన పిమ్మట, ఆ నివేదికలో సూచించిన సిఫారసులను వివిధ పార్టీల నాయకులతో చర్చించగలనని మంత్రి అన్నారు. వివిధపార్టీల నాయకుల అభిప్రాయాలను సేకరించిన పిదపనే ఈ నివేదిక రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయానికి సమర్పించబడగలదని శ్రీ చెన్నారెడ్డి వివరించారు.

కేంద్ర సమాజాభివృద్ధి శాఖామంత్రి శ్రీ యస్. కె. డే. ఈవరకే తన అభిప్రాయాలను కమిటికి తెలియచేసారని మంత్రి అన్నారు. ఈ కమిటి సభ్యులు కొన్ని జిల్లాపరిషత్ ప్రాంతాలలో పర్యటించి అధికారేతరుల అభిప్రాయాలను కూడా తెలుసుకోగలరని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

పరిస్థితి నిర్ణయాలకు వర్తించేవిషయంలో కమిటికి సహాయపడాలని, అసెంబ్లీ సభ్యుల దరూ తమ అభిప్రాయాలను తెలపాలని ఆయనఅన్నారు. పంచాయతీ బిల్లును పరిశీలించాలని సభను కోరుతూ సంయుక్త పరిశీలక సంఘం, తెలంగాణా ప్రాంతీయసంఘం ఈబిల్లును మాత్మంగా పరిశీలించినవనీ, బిల్లులోని వివిధ క్లాజులపై తమ అభిప్రాయాలు తెలిపినవని ఆయన అన్నారు. గుర్తింపు పద్ధతిని అనుసరిస్తూ రహస్యబ్యాలెట్ ద్వారా ఓటింగు జరపడానికి ఈబిల్లులో అవకాశం కల్పించబడిందనీ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠం చేయడానికి తీసుకునే ముఖ్యమైన చర్యలలో ఇది ఒకటి అని మంత్రి అన్నారు.

ఎక్సిక్యూటివ్ ఆఫీసర్ల నియామకానికి కూడా ఈబిల్లులో అవకాశం కల్పించబడినదని ఆయన అన్నారు. ఈ బిల్లును పరిశీలించి, వివిధ క్లాజులపై తమ అభిప్రాయాలను తెలుపవలసిందిగా ఆయన సభ్యులకు విజ్ఞప్తి చేశారు. అచరణ యోగ్యమైన ఎట్టి సూచనలైనా ప్రభుత్వం ఆమోదించి తీరుతుందని ఆయన

(మిగతా 6వ పేజీలో)

లండన్‌లో శ్రీ అశోక్ మెహతా

బొంబాయి, నవంబర్ 19

ప్లానింగ్ కమిషన్ డిప్యూటి చైర్మన్ శ్రీఅశోక్ మెహతా నిన్న న్యూయార్క్ నుండి లండన్ వచ్చారు ఆయన బ్రిటిష్ మంత్రులతోసమాలోచనలు ప్రారంభించినట్టు తెలుస్తున్నది.

కొలంబో రాజ్యాలసభ ఏర్పాటు ప్రతిపాదన ప్రస్తుతానికి లేదు'

రాజ్యసభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 19 పి.టి.ఐ.

భారత - చైనా సరిహద్దు వివాద పరిష్కారానికై కొలంబో రాజ్యాల మహాసభను ఏర్పాటుచేసే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో తెలిపారు.

ఘనా అధ్యక్షుని సూచన ప్రకారం ఈ మహాసభకు భారత, చైనాలు పరిశీలకులుగా హాజరవవలసి ఉంటుందనీ, ఈ సభఏర్పాటుకు ఇండియా అనుకూలంగా లేదనీ, అయితే కొలంబో రాజ్యాలను అదేశించవలసినది మనంకాదని ప్రధాని అన్నారు.

ఒకవేళ ఘనా అధ్యక్షుని సూచన ప్రకారం కొలంబో రాజ్యాలమహాసభను ఏర్పాటు చేసే పక్షంలో పరిశీలకులను పంపుతారా అని ప్రశ్నించగా, అవలు ఆ ప్రశ్నే ఉదయించదని ప్రధాని సమాధానమిచ్చారు "ఈమహాసభను ఏర్పాటుచేసేపక్షంలో మనం ఎటువంటి వైఖరిని అనుసరిస్తామో పరిశీలిస్తాము." అని ఆయన అన్నారు

కొలంబో ప్రతిపాదనలను యథాతథంగా చైనా ఆమోదించనందువల్లఅవి విఫలమైనట్టేనా అని శ్రీ ఎ బి వాజ్‌పేయి ప్రశ్నించారు.

కొలంబో ప్రతిపాదనలను భారతదేశం పూర్తిగాఆమోదించినదనీ, చైనాఆమోదించని పక్షంలో వాటిని అమల పరచడానికి చర్యలుగైకొనడం జరిగిందనీ అందువల్ల అవి విఫలమైనాయా ఫలించాయా అనే ప్రశ్నకు తావు లేదని ప్రధాని సమాధానమిచ్చారు.

ఈవిషయంలో ఐక్యఅరబ్ రిపబ్లిక్‌తో

(మిగతా 6వ పేజీలో)

డాక్టర్ కె. యల్. రావు కొలంబో చేరిక

కొలంబో, నవంబర్ 19

కేంద్రజలరిసోర్సెస్, విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేటి మధ్యాహ్నం కొలంబోలో చేరుకున్నారు. ఆయన నాలుగురోజులపాటు కొలంబో పర్యటిస్తారు.

వాల్కాట్ పరారీ నిరోధించలేనందుకు ప్రభుత్వాన్ని అభిశంసించే యత్నం వైఫల్యం

భద్రతా యంత్రాంగాన్ని విమర్శిస్తూ నాథ్‌పాయ్ ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం ఓటమి

న్యూఢిల్లీ, నవంబర్ 19 పి.టి.ఐ.

డేనియల్ వాల్కాట్ పరారీ కాకుండా నిరోధించ జాలనందుకు ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ లోక్‌సభలో ప్రతిపాదించిన తీర్మానం నేడు అధిక తేడాతో వీగిపోయింది.

వాల్కాట్ పరారీపై శ్రీనాథ్‌పాయ్ ప్రతిపాదించిన వాయిదా తీర్మానం, ప్రభుత్వాన్ని అభిశంసించేదిగా ఉన్నదీ ఈ తీర్మానానికి అనుకూలంగా 49 వోట్లురాగా ప్రతికూలంగా 254 వోట్లు వచ్చాయి.

ఆమెరికా జాతీయుడు డేనియల్ వాల్కాట్ గత నెలలో ఢిల్లీ సఫ్దర్ జంగ్ విమానాశ్రయం నుండి పరారీ అయిన విషయం పాఠకులకు విదితమే

ఈ తీర్మానంపై 160 నిమిషాలపేపు లోక్‌సభలో చర్చ జరిగింది. ఈ సమయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్యుద్ధం, జరిగింది హోమ్ రవాణా శాఖామంత్రులు రాజీనామాచేయాలని పక్షిపక్ష సభ్యులు కోరారు.

దేశభద్రత పట్లకుని ర్లక్ష్యంగా ఉన్నట్టు ఈ సంఘటనవల్ల తెలుస్తున్నదని

(మిగతా 6వ పేజీలో)

'కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణి ఉల్లంఘనను సహించే ప్రసక్తిలేదు'

ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 19 (యు ఎస్.ఐ) కాశ్మీర్‌లో యుద్ధవిరమణ శ్రేణిని ఎవరు ఉల్లంఘించినా సహించేదిలేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో స్పష్టంగా ప్రకటించారు.

కాశ్మీర్ యుద్ధ విరమణ శ్రేణి శాశ్వతమైనది కాదని, ఆ శ్రేణిని "ఆక్రమిత కాశ్మీర్" పలాలు ఉల్లంఘించరుగా నిరోధించలేమని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో ఇటీవల చేసిన ప్రకటన శ్రీ యస్. కారిష ప్రస్తావించగా ప్రధాని పై విధంగా అన్నారు. భుట్టో ప్రకటనపై ఐక్యరాజ్య సమితి ఫిర్యాదు చేయాలని సంకల్పించలేదని శ్రీ సి. ఎల్ తారిఖ్ ప్రశ్నకు ఆయన సమాధాన మిచ్చారు. పాకిస్తాన్‌తో సైనిక వ్యాపారాలు జరుపుతుండడంపట్ల బ్రిటన్, అమెరికాలకు కూడా ఆక్షేపణ తెలిపే యోచన లేదని శ్రీ కూపేష్ గుప్తా ప్రశ్నకు ఆయన సమాధాన మిచ్చారు.

చాక్ నోట్ గ్రామంలో పాకిస్తాన్ చొచ్చుకురావడంపై ఐక్యరాజ్య సమితి పరిశీలకుల నివేదిక ఇంకా చేరలేదని ప్రధాని అన్నట్టు పి.టి.ఐ విలేకరి పేర్కొన్నారు.

రెడ్‌క్రాస్ శతవార్షికోత్సవం
1863 - 1963
రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్నపాత్ర

ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో చిరకాలం నుంచి సాగుతున్న మానవసేవా సత్కార్యాలన్నీ సమకూడి రెడ్‌క్రాస్ పేరుక్రింద ఛేదించలేని గొలుసుగా రూపొందాయి. మానవత్వం అనే దానిని ఎవరంతట వారు ప్రదర్శించవలసినది. ఆర్తనాదుల సహాయార్థం వారికి లాభం చేకూర్చే చర్యలను కార్యరూపంలో పెట్టి ప్రతివారిలోను మానవత్వాన్ని రెడ్‌క్రాస్ మేల్కొల్పుతుంది. ఇందులో మతం, తరగతి, జాతి, రాజకీయాలకు తావు ఎంతమాత్రంలేదు. భారతీయ రెడ్‌క్రాస్‌కు మీ మద్దతు ఎంతయినా అవసరం వుంది. ప్రస్తుత వార్షిక నిధిసేకరణ, చందాదార్లను చేర్పించే వుద్యమంలో వీరోచితంగా సహాయపడండి.

సభ్యత్వాన్ని స్వీకరించండి

సముచితంగా ధనసహాయం చేయండి

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి

మెసర్స్ గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయివారు ఈ ప్రకటన స్థలాన్ని విరాళంగా ఇచ్చారు.

పంచాంగం

బుధవారం

20-11-1963

శ్రీ శోభకృతు సంవత్సర కార్తీక శుద్ధ తదియతిథి రాత్రి 10.8 వరకు పూర్వాషాఢ పూర్తి వర్జ్యం పగలు 2-58 మొదలు 4 38 వరకు

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు తేజి. వ్రతి నూలుతేజి. మామెలు తేజ, ధాన్యాలు అపరాలు పెరుగుదల

రైతులకు:- మామూలు పనులు చూచుకొనుట మంచిది

మంచిచెడ్డలు:- గవర్నమెంటు ఆఫీసులకు సంబంధించిన పనులకు. సంఘ రాజకీయాలకు, రాజీపరిష్కారాలకు, నూతన పరిచయాలకు, ఉద్యోగవ్యాపారాలకు, మీటింగులకుహాజరగుటకు అనుకూలము. ఇతరులకు హామీలుండుట తగదు.

అదృష్ట సంఖ్యలు:- 6-0-2

ఆంధ్రభూమి

బుధవారం,నవంబరు 20-63

జిల్లాలలో స్థితిగతులు

కలెక్టర్ల సమావేశంలోగవర్నర్ శ్రీ నగేశ్, ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రస్తావించిన అంశాలు ఆయా అధికారులకే కాక, దేశ ప్రజలకు కూడా ప్రత్యక్షంగా సంబంధించినవి. గవర్నర్ శ్రీనగేశ్ స్థూలంగా, నైతిక స్థాయిలో సింహావలోకనం చేస్తే ముఖ్యమంత్రి ప్రత్యేకమైనఅంశాలను ఎత్తుకుని స్పష్టమైనమార్గాలను సూచించారు. అది సహజం. ప్రభుత్వానికి అధిపతి ముఖ్యమంత్రి కనుక పరిపాలనా సమస్యల పరిష్కార బాధ్యత ఆయనపై ఉంది. జిల్లాలలో పరిపాలనాబాధ్యతకలెక్టర్లది. బ్రిటిష్ వారి హయాము నుండీ కలెక్టర్లు జిల్లాలకు సర్వాధికారులుగా ఉంటున్నారు. స్వాతంత్ర్యం తరువాత, ప్రణాళికలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ప్రవేశం తరువాత కలెక్టర్ల బాధ్యతఅనేకరెట్లు పెరిగింది.

అందులోనూ పంచాయితీ రాజ్యం ఏర్పడి, పరిషత్తులూ సమితులూ ఏర్పడ్డాక కలెక్టర్ల కార్యభారం చాలా సంక్లిష్టమైంది. రాజకీయ వాతావరణానికి చెందిన పరిషత్తు, సమితుల అధ్యక్షులు స్థానిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తారు.కలెక్టరు ప్రభుత్వ ప్రతినిధి. అందరి విధీ ప్రజాభ్యుదయమే అయినా, రూల్సూ నియమాలూ- ఆ చట్రాన్ని అనుసరించి కలెక్టర్లు వ్యవహరించలేరు. అంచేత ఉభయుల దృక్పథాలకూ వ్యత్యాసం వచ్చినప్పుడు. కలెక్టరు ఎంతో మెళకువగా వ్యవహరించవలసి ఉంటుంది. ఈ అంశాన్నే ముఖ్యమంత్రి యథాప్రకారం తన సహజధోరణిలో కొన్ని కొన్ని సమస్యలపైన కుండబద్దలు కొట్టినట్లు మాటాడారు అందులో ముఖ్యమైనది ప్రొహిబిషన్ నిబ్బందీలోని అవినీతి. వాళ్ళు తమ అక్రమ ప్రవర్తన వల్ల చాలా సమస్యలు తెచ్చిపెడుతున్నారనారు. ప్రొహిబిషన్ శాఖ అవినీతికరంగా ప్రవర్తిస్తున్నదనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. మద్యనిషేధ చట్టం దాదాపు విఫలమైందనేది లోలోపల పాలకవర్గమేఅంగీకరిస్తున్నది.అమలు పరచలేని నైతిక సంస్కరణ చట్టాలు అలాగే విఫలమవుతాయి. మితిమీరిన బాధ్యతలతో యివ్వాటికే ఎక్కువ భారాన్ని మోస్తున్న కలెక్టర్లు ప్రొహిబిషన్ శాఖపై నిఘా వేసి, అవినీతిపరులపై ఎంతవరకూ చర్యతీసుకోగలరనేది అనుమానాస్పదమైనవిషయం

ప్రత్యేకమైన శాఖలో అవినీతి గురించేకాక,స్థూలంగా ప్రభుత్వోద్యోగులలో అవినీతి గురించి కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. లంచగొండితనం, అవినీతి అనేది జాతీయ సమస్యలుగా పరిణమించాయి. అవి ఎంత గాఢంగా వ్యాప్తి చెందాయనేదానిపైన ముఖ్యమంత్రి అభిప్రాయం ఎలా ఉన్నా. యదార్థమేమిటో ప్రజలకు అనుభవపూర్వకంగా తెలుసు.

పోగా ధరల స్థిరీకరణ, ఆహారధాన్యాలధరల పెరుగుదలగురించి ముఖ్యమంత్రిప్రస్తావిస్తూ. డిసెంబరు లోపు నధరలను అదుపులోకి తీసుకురాలేకపోతే, కొత్త చర్యల గురించి ఆలోచించవలసి ఉంటుందన్నారు. అప్పటికి కొత్త పంట ఎలాగూ మార్కెటులోకి వస్తుంది గనుక, ఏ కొంచెమైనా ధరలు తగ్గవచ్చు. లేక తగ్గకపోవచ్చు. ఇటీవలి అధికవర్షాలవల్ల కృష్ణ గోదావరి జిల్లాలలో కొంత పంట దెబ్బ తిన్నది. దాని ప్రభావం మార్కెటుపై ఎంతవరకూ ఉంటుందో వేచి చూడవలసి ఉంది.

ఇవన్నీ యిలా ఉండగా భూమిశిస్తువ్యవసాయరుణాలు ఎక్సైజు సుంకం వగైరా బకాయిలు 12 కోట్ల రూపాయిల దాకా ఉందని ముఖ్యమంత్రి తెలియచేస్తూ, ఆ బకాయిని నిష్కర్షగా వసూలు చేయవలసిందని కలెక్టర్లను హెచ్చరించారు. తెలంగాణా జిల్లాలలోనే ఎక్సైజు బకాయిలుంటాయి. అవి 4 కోట్ల వరకూ పెరిగిపోయాయట. అంత పెద్ద మొత్తాలు వసూలు కాకండా ఉండిపోయాయంటే, కలెక్టర్లే కాక ప్రభుత్వం కూడా జాప్యం వహించి ఊరుకుందన్నమాట. ముఖ్యమంత్రి అన్నట్లు, ఎక్సైజు బకాయి పెట్టిన వారు సంపన్నులైన ఒక వర్గంవారు. వాళ్ళను ఉపేక్షించడంలో అర్థం లేదు. భూమి శిస్తుబకాయిలు, వ్యవసాయ రుణాలు అనేసరికి రెవెన్యూ అధికారులు ఎంత ఖచ్చితంగా ఉందామనుకున్నా సాధ్యపడదు. బీదరైతుల వద్ద నిర్దాక్షిణ్యంగా వసూలుచేస్తారు గాని సంపన్నుల దగ్గరకు వచ్చేసరికి రకరకాల ఒత్తిడులు ఎదురవుతాయి. అంత పెద్ద మొత్తం పెరిగిపోవడానికి అవే కారణం. ఆ ఒత్తిడులు తొలిగే మార్గమేమిటో ముఖ్యమంత్రి సూచించలేదు.

ఆదరించవలసిన కళ

స్వాతంత్ర్యం వచ్చినతరవాత, ప్రజాప్రతినిధులు అధికారాన్ని చేపట్టిన తరవాత, ఆర్థికాభివృద్ధినేకాక,సాంస్కృతిక రంగంలో కూడా పునరుజ్జీవనం కల్గించాలని పాలకవర్గం యథాశక్తి ప్రయత్నిస్తున్నది. కేంద్రంలో సాహిత్య. సంగీత, లలితకళాఅకాడమీలు వెలిశాయి; మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం వాటిని త్వరచింది. ఆ అకాడమీలు [illegible] న్నాయనేది ప్రస్తుతం; అవి సదుద్దేశంతోనే స్థాపించబడ్డాయనేది నిర్వివాదాంశం సాంస్కృతిక [illegible] గాయకులనూ [illegible] యితర రాష్ట్రాలకు [illegible] ;యితర రాష్ట్రాల [illegible] కృతికబృందాలు [illegible] డికి వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అటువంటి బృందాలను విదేశాలకు కూడా పంపిస్తున్నది.

[illegible] సంస్కృతిపట్ల యింత [illegible] కనబరుస్తున్న [illegible] ఒకానొక కళను మాత్రం ఏలనో సంపూర్ణంగా విస్మరించింది; విస్మరించడమే కాదు, పూర్తిగా నిరాదరణ చూపుతున్నది, అవళేళమైనా సానుభూతిని అలవరుచుకోలేక పోతున్నది. - అదే సర్కస్ కళ; సర్కస్ అనే పదం విజాతీయమైనా, ఆ కళ మాత్రం మనకుఅనాది నుండి ఉన్నదే. సర్కస్ అనేది కళ కాదని పాలకవర్గం భావిస్తున్నదేమో తెలియదు; అదే నిజమైతే, ప్రభుత్వానికి కొన్ని సంగతులు విన్నవించుకోవలసిఉంది.కలియుగభీముడని అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన స్వర్గీయ కోడి రామమూర్తి నాయుడు పాశ్చాత్య దేశాలలో కూడా అన్ని ప్రశంసలను ఎలా అందుకున్నాడు? ఏడవ ఎడ్వర్డు చక్రవర్తి సమక్షంలో ప్రదర్శనలిచ్చి. వెండి గదను బహుమతిగా ఎలా అందుకున్నాడు?

నగరంలో ప్రస్తుతం ప్రదర్శనలిస్తున్న ఒక సర్కస్ బృందం యజమాని శ్రీ కె.దామోదరన్ తెలియచేస్తున్న కొన్ని అంశాలు సహృదయుల నెవరినైనా కదిలించక మానవు. కోడి రామమూర్తి వంటి జగజ్జెట్టి జన్మించిన రాష్ట్రంలో ప్రభుత్వం సర్కస్‌ను ఒక కళగా గుర్తించకపోవడమే కాక, కనీస సదుపాయాలను కూడా కల్పించడం లేదని శ్రీ దామోదరన్ అంటున్నారు. నాటకాలకు. నృత్య ప్రదర్శనలువగైరాలకు-వినోదం పన్ను మినహాయింపు ఉంది. కాని, సర్కస్‌కు ఆపాటి సహాయం కూడా లేదు. మహారాష్ట్ర, మద్రాసు ప్రభుత్వాలు సర్కస్‌ను ఒక కళగాగుర్తించి వినోదం పన్ను మినహాయించాయి. ఆంధ్రప్రదేశ్ మాత్రం సర్కస్‌ను ఉదాసీనంగా చూస్తున్నది.

తక్కిన నాగరిక దేశాలలో సర్కస్ కళకు విపరీతమైన ప్రోత్సాహం అక్కడి ప్రభుత్వాలిస్తూంటే, మనదేశంలో ఆ కళ రామరామ అంటిస్తున్నది. క్యాపిటలిస్టు అమెరికాలోనూ కమ్యూనిస్టు రష్యాలోనూ—సర్కస్ శిక్షణ కళాశాలలున్నాయి.రష్యాలో వాటినిప్రభుత్వమేనడిపిస్తున్నది అంచేత సర్కస్‌అనేది కేవలం బూర్జువాకళ అనీ, సోషలిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకమనీ అనుకునేందుకు వీలు లేదు.

క్రికెట్ అనేసరికి రేడియో స్టేషన్లను సైతం వ్యాఖ్యానాలకు ఉపయోగించే ప్రభుత్వం సర్కస్ కళను మాత్రం సిండరెల్లా వలె చూస్తున్నది. సినిమాప్రొడ్యూసర్లకు సహాయం చేసి, హైదరాబాదు రప్పించాలనే పథకాన్ని పరిశీలిస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వం సర్కస్ కళాకారుల విజ్ఞప్తిని పెడచెవిని పెడుతున్నది. వారు ధన సహాయాన్ని కోరడం లేదు; తక్కిన రాష్ట్రాలవలె వినోదం పన్నును మినహాయించాలని మాత్రమే కోరుతున్నారు. సినిమా పరిశ్రమలో ఉన్న "గ్లామర్" సర్కస్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి [illegible] చరించక పోవడం సహజం.

ఆబాలగోపాలాన్నీ ఆకర్షించే సర్కస్ కళకు బ్రిటిష్ వారిహయాములలోనే ఎక్కువ ప్రోత్సాహముండేది. సర్కస్ బృందాలు ఎదుర్కొనే కష్టాలు విపరీతమైనవి. ఆర్థికంగా వారికి లభించేది స్వల్పం:యీతిబాధలుఅధికం

రాజకీయ పర్యావలోకనం

నేటి బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ

బ్రిటన్ రాజకీయాలు చిత్రంగా ఉంటవి. పార్టీలో ఒకరితో నొకరు ఎంత కీచులాడుకొన్నా సులభంగా బయటపడరు బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ విషయాలు ఇంకా చిత్రమైనవి. పార్టీ నాయకత్వానికి కూడ వోట్లు తీసుకొనే పద్ధతి వాళ్ళకు లేదు. అయినప్పటికి నాయకుని దొన్నుకొనడంలో వాళ్లు చాలా చతురత కనపరుస్తారు మాక్మిలన్ తర్వాత హ్యూంను ఎన్నుకొనడంలో ఈ చతురత తెలుస్తున్నది.

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ రాజీనామా ఇవ్వడమూ, క్రొత్తనాయకుడు లార్డ్ హ్యూమ్‌ను ఎలిజబెత్ రాణి మంత్రివర్గం ఏర్పాటుచెయ్యమని ఆహ్వానించడమూ, లార్డ్ హ్యూమ్ వెంటనే అనుమతించి తన మంత్రివర్గాన్ని తెలియజేయడమూ, అంతా హటాత్తుగానే జరిగిపోయినది. మాక్మిలన్ ప్రభుత్వం పదవిగా అంతమవుతుందా అని అందరూ అనుకొన్నంత సేపుకూడా పట్టలేదు క్రొత్త ప్రధానిని దొన్నుకొనడం.

ఈ సందర్భంలో బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ పరిశీలార్హం అవుతుంది. మొన్నమొన్నటి కన్సర్వేటివ్ పార్టీ వార్షిక సమావేశం జరిగినది అందులో ఎవరి మట్టుకు వాళ్లు చాలామంది నాయకులు పార్టీ నాయకత్వం సంపాదించడానికి భగీరథ ప్రయత్నాలు చేశారు. ఈ ప్రయత్నాల ఫలితంగా కన్సర్వేటివ్ పార్టీలోని బలాబలాలు కొన్ని తెలివిచ్చినవి. నిజానికి కన్సర్వేటివ్ పార్టీకి పరిణామాయిషీ లేదనే చెప్పాలి. లేబర్ పార్టీ సమావేశాలు జరుగుతుండడమూ, ఆ సమావేశాలలో పలువిషయాలుచర్చించబడుతుండడమూ, పలు తీర్మానాలు ఆమోదించబడుతు డడమూ చూచిన మీదటనే కన్సర్వేటివ్ పార్టీ నభ్యులు తాముకూడ సమావేశాలు చెయ్యడమూ. తమకు అవసరమైన విషయాలు ఆలోచించడమూ. మొదలుపెట్టారు. లేబర్ పార్టీకి కన్సర్వేటివ్ పార్టీకి ఒక చిత్రమైన వ్యత్యాసం ఉన్నది:

లేబర్ పార్టీ ముందుపుట్టి పార్లమెంటులోనికి ప్రాకినది, కన్సర్వేటివ్ పార్టీ పార్లమెంటులోపుట్టి బయటకు ప్రాకినది. లేబర్ పార్టీ నాయకులు పార్టీ సభ్యుల మద్దతుమీద ఆధారపడి వుంటారు. కన్సర్వేటివ్ పార్టీలో సభ్యులు నాయకుల గొప్పతనంమీద ఆధారపడివుంటారు.

ప్రస్తుత వైఖరి

ఈ మాట ఇన్నాళ్ళనుంచి నిజమే అయినప్పటికి ఇప్పుడిప్పుడు పరిస్థితులు మారుతున్నవి. లేబర్ పార్టీ సభ్యులు తమ విధానాలను ఇదమిద్ధమని ప్రత్యేకించి చెప్పి తమ నాయకుల చేత వత్తిడి చేయలేకుండగానూ ఉన్నారు; కన్సర్వేటివ్ పార్టీ సభ్యులు నాయకులు చెప్పిన మాటలకు కాళం వేస్తూ భళీ భళీ అని హర్షధ్వానాలు జేసి మాట్లాడక ఊరకుండగానూ ఉండలేకున్నారు.

ఒకవేళ తమ నాయకులకు విధానాలను గురించి చదువులు నేర్పలేకున్నప్పటికీ నేటి కన్సర్వేటివ్ సభ్యులు తమ అభిప్రాయాలను కూడ తమ నాయకులు గుర్తించాలని వాదిస్తున్నారు. నిరుటి సంవత్సరం కన్సర్వేటివ్ పార్టీ సమావేశంతో బ్రిటన్ యూరప్ ఉమ్మడి విపణిలో పాల్గొనడాన్ని గురించి తీవ్రమైన వాదోపవాదాలు జరిగినవి. అవు నవేవాళ్లు కాదనే వాళ్లూకూడ తీవ్రంగా వాదించుకొన్నారు స్వేచ్ఛగా తమ తమ అభిప్రాయాలను చెబిలుర్చారు. అలాగే ఈ యేట సమావేశంలో మున్సిపల్ పన్నులను గురించి వ్యవసాయాన్ని గురించి పెద్ద చర్చ లేకపోగివచ్చి. పన్నులను గురించి మధ్యతరగతివాళ్లూ. మధ్యతరగతికి క్రింద వున్నవాళ్లూకూడా తీవ్రంగా ప్రతిఘటించారు. ఇది పేదిక పైకూర్చొన్న నాయకవర్గానికి అంతగా రుచించలేదు.

నాయకత్వాన్ని గురించిన సందేహం

పైగా ఈ యేటి కన్సర్వేటివ్ సమావేశంలో సభ్యులందరికీ నాయకుడు ఎవరు అవుతారనే సందేహం వట్టుకు పీడిస్తూనే ఉన్నది. ప్రొఫ్యూమో ప్రేమగాథ బయటపడ్డప్పటినుంచీ మాక్మిలన్ ప్రభుత్వం యెప్పుడు రాజీనామా యిస్తుందాఅని అందరూ ఎదురుచూస్తూనే ఉన్నారు. ప్రొఫ్యూమో తప్పుడునడతను గమనించలేని మాక్మిలన్ పార్టీ నాయకుడుగా ఉంటూఉండడం ఖాయంకాదని చాలామంది వ్యాఖ్యానించారు. అయితే మాక్మిలన్‌మీద వ్యక్తిగతంగా మాత్రం ఎవరికీ అనుమానం లేకపోయింది. ప్రొఫ్యూమో అవక్యవ్రవర్తన తెలిసిన తర్వాత కూడా చాలామంది మాక్మిలన్ ప్రభుత్వం సాగించగలిగాడు. పార్టీ సమావేశం రేపు జరుగుతుందనగా నేటివరకూకూడ మాక్మిలన్ ఎప్పుడు రాజీనామాఇచ్చేదీ, అతనితర్వాత ఎవరు నాయకుడు కాబోయేదీ ఊహామాత్రంగానే ఉండినది. చివరకు మాక్మిలన్ తానే ముందుకూడా నాయకుడుగా ఉంటానంటాడేమో అనికూడ కొందరు సందేహపడ్డారు. ఇటువంటి అనిశ్చిత వాతావరణంలో కన్సర్వేటివ్ వార్షిక సమావేశం ప్రారంభమయినది.

తెర వెనుక విషయాలు

సమావేశం ముగిసేలోపున ఈ విషయం తేలిపోతుందని సభ్యులు అనుకొన్నారు మంగళవారంనాడు సమావేశం ప్రారంభమయినది. కొద్ది పేపటలోపే మాక్మిలన్ జబ్బుస్థితిలో ఉన్నాడనీ, అవరేషన్‌కై ఆస్పత్రిలో చేర్చబడ్డారని వార్త వచ్చినది. దీనితో కన్సర్వేటివ్ పార్టీ సమావేశం ప్రాణంలేని కళేబరంలాగు అనిపించినది. గురువారం నాడు మాక్మిలన్ రాజీనామా ఇస్తున్నారనీ, ఆరోగ్య కారణంచేత ఆయన నాయకత్వాన్ని విరమించుకొంటున్నారనీ, తర్వాత నాయకునిపార్టీ "మామూలు

(మిగతా 4వ పేజీలో)

కొప్పుల కృపమ్మకు సన్మానం

గుంటూరు, నవంబరు 19

గుంటూరు పట్టణ మునిసిపల్ కౌన్సిలునకు 1వ వార్డు రిజర్వుస్థానం నుండి ఎన్నికయిన శ్రీమతి కొప్పుల కృపమ్మ గౌరవార్థం, నగరంలోని క్రిస్టియన్ యూనియన్ సభ్యులు బహుళార్థ సాధక పాఠశాలలో సన్మానసభజరిపారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ గౌరయ్య స్వాగతవచనాలు పలికారు. ఎ. ఇ. ఎల్. చర్చి అధ్యక్షులు శ్రీ దేవసహాయం సభాధ్యక్షత వహించారు. శ్రీ పౌలస్, శ్రీ నీతయ్య ప్రభృతులు ప్రసంగించారు.

ఐనాసరే అనంత శ్రమకోర్చి కళను పోషిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం నగరంలో ఉన్న బృందం ఖండాంతరాలలో ప్రదర్శనలిచ్చి భారత దేశ ప్రతిష్ఠనుయినుమడింప చేసింది. ఆ అధిపతి శ్రీ దామోదరన్ నలభై సంవత్సరాలుగా సర్కస్ కళకే తనజీవితాన్ని అంకితంచేసి, ఆ కళను కాపాడుతూ వస్తున్నారు. ఆ కళను రెండువందల మందికి తర్ఫీదు లిస్తున్నారు. వ్యాయామ శాస్త్రంలో ఆయన యిచ్చే శిక్షణ మిలిటరీ కమాండర్లను సైతం ఆశ్చర్యచకితుల్ని చేసింది. సర్కస్ కళలో యోగ శాస్త్రం, వ్యాయామ శాస్త్రం, దృశ్య కళ — అన్నీ యిమిడి ఉన్నాయి.

ఆంధ్రులకు - స్వర్గీయ కోడి రామమూర్తి అంతర్జాతీయ ప్రతిష్ఠ నార్జించి పెటాడు. ఆయనకు అత్యంత ప్రియమైన కళను పోత్సహించడం రాష్ట్రప్రభుత్వానికి సముచితంమద్రాస్ మహారాష్ట్ర ప్రభుత్వాలు చేసిన పాటి సహాయాన్నైనా చేయడం కనీస కర్తవ్యం. సహృదయులైన ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారూ. ఆర్థిక మంత్రి బ్రహ్మానందరెడ్డిగారూ యీ సమస్యను సానుభూతితో పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.

తెనాలి, బాపట్ల, రేపల్లె తాలూకాలలో రెండవ పంటకు నీటి సరఫరా

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, నవంబర్ 19

జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తెనాలి, బాపట్ల, రేపల్లె తాలూకాలలోని 60వేల ఎకరాల రెండవ పంటకు (రాబ్యం) ఈ ఏడాది నీళ్లు వదలబడతవన్నారు.

అక్కుర్తు మంచిరకం క్వింటాల్ ఒకటికి రు. 62/-, తక్కువరకం రు. 59/- గరిష్ఠ ధరగా నిర్ణయించబడిందనీ, ఈ ధరలు గోదావరి జిల్లాలోని ధరలకన్నా తక్కువ అని ఆయన తెలియజేశారు.

ఇటీవల వర్షాలకారణంగా దెబ్బతిన్న జిల్లా పరిషత్తు రోడ్ల మరమ్మతులకైదు. 5 లక్షలు. పి.డబ్ల్యు.డి రోడ్ల మరమ్మతులకైదు 5 లక్షలు మైనర్ ఇరిగేషన్ చెరువుల రిపేర్లకై 1 లక్ష ప్రభుత్వాన్ని ధరం అడిగినట్లు తెలియజేయబడింది.

కాడికొండ, పల్లపట్ల, వేటపాలెం బాపట్ల పంచాయితీ సమితుల ఆఫీసు భవన నిర్మాణానికై ఒక్కొక్కదానికి రు. 45,000/- నవరించబడిన ఎస్టిమేట్లు మంజూరుచేయబడినవి.

ఇటీవల వివరీత వర్షాలమూలాన నష్టపడిపోయిన గుడిసెలవారికి జిల్లా మొత్తంమీద రు. 50 వేల రూపాయలు పంచబడినవనీ, కైకాలంగానికి తక్కావీరుణాలక్రింద ఇవ్వటానికి రు. 10 లక్షలు కావాలని ప్రభుత్వాన్ని కోరడమైందనీ, మిరపవంట పాడయిపోయిన రైతాంగం నష్టపోయార్థం రు. 2 లక్షలు ప్రత్యేకంగా కోరబడినవని జిల్లా కలెక్టరు పత్రికా విలేకరులకు తెలియజేశారు. శిస్తు రెమిషన్ ఇప్పించవలసినదిగా గూడ ప్రభుత్వాన్ని కోరడమయినది.

ఎస్.ఎస్.ఎల్.సి. చదివిన ఆడపిల్లలకు సైపురైటింగ్, షార్టుహాండు, బుక్ కీపింగ్‌లకు నేర్పించటానికై, వృత్తి విద్యాకేంద్రాన్ని ఒకదానిని గుంటూరులో నెలకొల్పమని, శ్రీ వంశీ మహిళ డైరెక్టరుగారికి సిఫార్సుచేయబడినది. ఇట్టి వృత్తి విద్యాకేంద్రం ఒకటి ఏలూరులో ఉన్నది.

పల్నాడు తాలూకాలోని పట్లవాడు గ్రామంలోని చెరువు మరమ్మతులకైదు. 14,200 మంజూరు చేయబడినది. జిల్లా కలెక్టరు ఇంకను అనేక అంశాలను తెలియజేశారు.

మైనర్ ఇరిగేషన్ పథకాల సత్వర అమలుకై కలెక్టర్లకు ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 19

(ఎ.ఎస్.ఎస్)

తృతీయ ప్రణాళికలో మైనరు వ్యవసాయ కార్యక్రమాలను శీఘ్రంగా అమలు పరచటానికి, జిల్లాకలెక్టరుల వద్ద నుండి అర్థిక, పరిపాలనా సంబంధమైన విషయాలను గురించి అభిప్రాయాలు సేకరించటంలో జరిగే జాప్యాన్ని తొలగించటానికి, ప్రభుత్వం ఒక ఉత్తరువును జారీ చేసింది.

ఈ ఉత్తరువును అనుసరించి, చీఫ్ ఇంజనీర్లు, రెవిన్యూబోర్డు పరిశీలనలో ఉన్న విషయాలను గురించి (మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్) ఇరిగేషన్ [illegible] నిర్ణయించిన రెవిన్యూబోర్డు సభ్యులతో సమావేశం నెలకొక పర్యాయమైనా ఏర్పాటు చేసి పరిశీలన క్రింద ఉన్న ప్రణాళికలను గురించి శీఘ్రంగా తుది నిర్ణయాలు చేయాలి

వ్యవసాయోత్పత్తిని అధికతరం చేయటం, ఆహారధాన్యములవిషయంలో స్వయంసమృద్ధిని సాధించటం తృతీయ ప్రణాళికా లక్ష్యములలో ఒకటని పేర్కొనబడింది. అధికతర వ్యవసాయాభివృద్ధి, స్వయంసమృద్ధమైన ఆర్థిక ప్రతిఫలం పెంచటానికి మైనరు వ్యవసాయ కార్యక్రమములను శీఘ్రంగా అమలుపరచాలి వీటిని అమలు పరచటానికి కావలసిన పెట్టుబడి స్వల్పం గనుక బాధ్యం వుండబూడరు ఇట్టి పథకముల అమలునకు, ప్రతిఫలం పొందటానికి గల వ్యవధి స్వల్పం గనుక వీటివల్ల కలిగే ప్రతిఫలం కూడా అల్పంగానే వుంటుంది.

పబ్లిక్ వర్క్స్ శాఖ ముఖ్య జిల్లా కలెక్టర్లకు సమాచారం చేరిన ఒక నెల దినముల లోపల వారు అట్టి విషయాన్ని తమ అభిప్రాయాన్ని తెలుపాలని ప్రత్యేకించి ఈ ప్రభుత్వ ఉత్తరువులో వుంది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

దుక్కఇనుము ఫ్యాక్టరీలైసెన్సు కొరకు దరఖాస్తు: సింగరేణి గనులఉత్పత్తివ్యయం హెచ్చు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 19

రాష్ట్రంలో దుక్కఇనుము ఫ్యాక్టరీ స్థాపించడానికి లైసెన్సుకొరకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ కేంద్రప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నదని నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి తెలియచేశారు

అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి జవాబుచెబుతూ, దుక్క ఇనుము ఫ్యాక్టరీ స్థాపనకు కళింగ ఇండస్ట్రీస్, ఆంధ్ర సిమెంట్స్ అనే రెండు ప్రైవేటు సంస్థలకు లైసెన్సు లోగడ మంజూరు చేసినట్లు చెప్పారు. కళింగ ఇండస్ట్రీస్ దరఖాస్తును ఉపసంహరించుకొన్నదనీ, ఫ్యాక్టరీ స్థాపనకు ఆంధ్ర సిమెంట్స్ చర్యలు చేపట్టుకొన్నట్టు తెలియడంలేదని ఆయన అన్నారు

కాస్త్రంలో లభ్యంకాగల ముడి సరుకులతో దుక్క ఇనుము ఫ్యాక్టరీ నిర్వహణ సాధ్యం కాగలదని కేంద్రప్రభుత్వం నెలకొల్పిన సాంకేతిక సంఘం పేర్కొన్నదనీ. ఉత్పత్తివ్యయం తదితర అంశాలపై ప్రస్తుతం పరిశీలన సాగుతున్నదని ముఖ్యమంత్రి వివరించారు.

దుక్క ఇనుము ఫ్యాక్టరీని ఎక్కడ స్థాపించాలన్న విషయమై అంతవరకు తుదినిర్ణయం జరగలేదని కూడా ఆయన తెలిపారు.

నాగ్పూర్ ప్రణాళికా కాలంలో విశాఖపట్నంవద్ద ఉక్కు కర్మాగారం నెలకొల్పే అవకాశం గలదని కేంద్ర ప్రభుత్వం సూచన ప్రాయంగా తెలియచేసిందనీ, ఈ సందర్భంలో ప్రాథమిక పరిశీలన సాగుతున్నదని కూడా ముఖ్యమంత్రి చెప్పారు

సింగరేణి బొగ్గు గనులలో ఉత్పత్తి వ్యయం

ఇతర బొగ్గుగనులతో పోల్చినపుడు, సింగరేణి గనులలో ఉత్పత్తి వ్యయం అధికమని శ్రీ వై. సి. వీరభద్రగౌడ్ ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రప్రభుత్వం నియమించిన ధరల నవరణసంఘం, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత, సింగరేణి బొగ్గుధర ఎక్కువగా ఉండడం సహజమేనని అంగీకరించినట్లు ఆయనపేర్కొన్నారు.

ఖర్చులను తగ్గించడానికి, బొగ్గు ఉత్పత్తిలో సామర్థ్యం పెంపొందించడానికి సింగరేణి గనుల యజమానులు కృషి చేస్తున్నారని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

మద్యపానీయాల ఉత్పత్తికి లైసెన్సులు

రాజా మహాబూబ్ కరణ్, నగరంలో మద్యం తయారుచేయడానికి లైసెన్సు మంజూరు చేసినట్లు శ్రీ ఇ. అయ్యపు

జహీరాబాద్ కమ్యూనిస్టుపార్టీ ఆందోళన

జహీరాబాద్, నవంబర్ 19

స్థానిక తాలుకా కమ్యూనిస్టుపార్టీ, పంచ విప్రోహాళ్కుల విభ్యంతరములపట్ల ఆందోళనను వ్యక్తంచేస్తూ ప్రభుత్వం ఇట్టి శక్తులను అణచివేయటానికి సముచితమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశానికి శ్రీ పి. లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు.

జనవాణి

వేములవాడ పట్టణం దుస్థితి

ఆర్యా!

ఇక్కడి పురవీధుల దుస్థితిగురించి అనేక మార్లు వైర్లెస్‌గారికి. వినతిపత్రాలు అర్పించుకుంటూ వత్సాము కొందరు ప్రజాభిమానులు పత్రికలద్వారా కూడా తెలియపరచినారు. కాని ప్రయోజనం శూన్యం. ప్రజాస్వామ్య భారత దేశంలో ప్రజలమాటకు విలువలేదంటే ఆశ్చర్యకరంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ మున్సిపల్ ఏరియాలో దీపాలూ ఇంత చందాలలగాలేదు. మున్సిపల్ అధికారులకు చెప్పి లాభం లేదుగనుక పై అధికారులైనా ఈ విషయంలో తగుచర్యలు గైకొనాలి.

వేములవాడ రాంపెల్లి ఇస్తారి.

* * *

సన్మాన సంచిక

ఆర్యా!

ప్రసిద్ధ చిత్రకారులయిన శ్రీ కె. వేణుగోపాల్ సన్మాన సంచిక త్వరలో ప్రచురింపబడును. వ్యాసములను పద్యములను నవంబరు మాసాంతములోపల పంపి సంచిక ముద్రణ విషయమున తోడ్పడగలందులకు రచయితలకు విజ్ఞప్తి.

కోగంటి దుర్గామల్లికార్జునరావు

సన్మాన సంఘ కార్యదర్శి. పామర్రు

* * *

గద్వాల తాలూకాలో కమ్యూనిస్టు పాలన:

ఆర్యా!

గద్వాల తాలూకాలో, ప్రభుత్వం యెంతెంతగా అధికార వికేంద్రీకరణ శాసనాలుచేస్తూ పోతున్నదో అంతంతగా కమ్యూనిస్టు నియంతృత్వం వ్యాపించిపోతున్నది. కన్నుమూసి తెరచేలోగా భండాంతరాలు తిరుగగల శాస్త్రాభివృద్ధి అభివృద్ధి అయే కాలంలో ఈ తాలూకాలోని కొన్ని గ్రామాలలో పోస్టాఫీసుకు చేరినాటప్పుడు చిరునామాదారునికి చేరడానికి కొన్ని రోజులు తీసుకుంటున్నది.

ఈతాలూకాలోని అయిజ గ్రామం పంచాయితీ సమితి కేంద్రంగల గొప్ప గ్రామం. ఈగ్రామంలోని పోస్టాఫీసులో ప్రతిదినమూ ఉదయం టప్పాసార్టింగూ ముద్రణా జరిగే సమయంలో అక్కడ కమ్యూనిస్టు నాయకులందరూ కూర్చొని ప్రతిపాదనలు సాగించాలిన తర్వాత అందులో ఆ నాయకులకు యెలాటి ఉపయోగం లేనివిషయాలు కనుకపుంటే ఆ చిరునామాదారునికి (యే వర్గానికి చెందనివాడైతే) వెంటనే తీసుకుపోతుందనీ, లేకుంటే "సహోద్రతకలాయస్వాహా" అవుతుందని ఆపేక్షలనుండివర్తమానాలు వస్తున్నవి

కృష్ణా డెల్టాకు నాగార్జునసాగర్ నీరు

ప్రాజెక్టు రెండవదశ పూర్తికాగానే లభ్యం కాగలదని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, నవంబర్ 19

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో రెండవదశ పూర్తి అయ్యేవరకు, కృష్ణా డెల్టాకు నాగార్జున సాగర్ నీటివల్ల జల సమృద్ధికలిగి ఎక్కువభూమి సాగులోకి రాగలదు. శీలేరు ప్రాజెక్టుపూర్తియైన తరువాత, హైడల్ ప్లాంటు నిర్మాణానంతరం, గోదావరిలో నీటిపారుదల నిరవధికంగా పుండటంవల్ల గోదావరి డెల్టాకుకూడా విశేష ప్రయోజనం కలుగుతుందని రాష్ట్రవ్యవసాయవిద్యుత్సరఫరా శాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్నటిదినంఇక్కడ గౌన్లవారిపాలెంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ఇటీవల వర్షాలవల్ల కలిగిన నష్టాల దృష్ట్యా రెండవ పైరుకు నీటి సరఫరా చేయుంటాలని కోరుతూ లందరు, కైకలూరు తాలూకాల రైతులు రాష్ట్ర మంత్రికి విజ్ఞాపన పత్రములు సమర్పించారు. బంటుమల్లి, మోటూరు తాలుకల క్రింద భూములు కలిగిఉన్న రైతుల సమస్యలను గురించి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చర్చించారు. ఈ ప్రాంతాలలోని భూములకు వరదవల్ల అపార నష్టం సంభవించిందని, యీ ప్రదేశాలను రెండవ పైరుకు నీటి సరఫరా చేయవలసిన ప్రాంతాలలో చేర్చాలని వారు రాష్ట్ర మంత్రిని అభ్యర్థించారు ఈ సమస్యలను పానుభూతితో పరిశీలిస్తామని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు,

అధిక వర్షాలవల్ల నష్టాలపై గురియైన చీరాల, పొన్నూరు, జాగర్లమూడి గ్రామాలు ఆయన పర్యటించారు.

ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భంలో శ్రీమతి ఇందిరా గాంధి డిసెంబర్ నెల 16వ తేదీబాడు యిక్కడికి వస్తారు. ఈ సందర్భంలో ఇక్కడ ఆమె కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, పట్టణాంగ్రెసు అధ్యక్షుని తోను, పురప్రముఖులతోను చర్చించారు. పురపాలక సంఘం శ్రీమతి ఇందిరా గాంధికి పౌరసన్మానం చేస్తుంది. ఆమె బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తుంది.

శ్రీ చిట్టి కార్యదర్శిగా ఆర్యోపనిషత్ సంఘం ఆమె కార్యక్రమాన్ని రూపొందిస్తుంది

నిజామాబాద్‌లో నెహ్రూ జన్మదినోత్సవం

నిజామాబాద్, నవంబర్ 19

నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా నిజామాబాదులో రోటరీక్లబ్బు కొత్తగా స్థాపించిన 'లండన్ గార్డన్' పాఠశాలకు రోటరీక్లిబ్బు నర్సుడు, స్థానిక గిరిజాల కళాశాల ప్రిన్సిపాల్ అయిన శ్రీ ఆర్. సూర్యనారాయణమూర్తి పారితోషికోత్సవం జరిపారు.

ప్రధాన అతిథిగా హాజరైన జిల్లా కలెక్టరు శ్రీ బి.యస్.రామన్ మాట్లాడుతూ, కిండర్ గార్టన్ పాఠశాలను స్థాపించినందుకు రోటరీక్లబ్బు వారిని అభినందించారు. దేశంలో విద్యా సంస్థలను ఇతోధికంగా స్థాపించవలసిన ఆవశ్యకతను శ్రీ సూర్యనారాయణ మూర్తి వివరించారు. రోటరీక్లబ్బు వ్యవస్థ డాక్టర్ నాగభూషణ. కూడా మాట్లాడారు.

అంతకు పూర్వం, రోటరీక్లబ్బు సభ్యులు క్లబ్బు ప్రెసిడెంట్ శ్రీ బమ్బు శాయ్ అధ్యక్షతన జరిగిన సభలో వి. దువందర్భంలో—కాడ్బరీ నైట్ నృత్యోత్సవం చిరస్మరణీయమైంది.

రాగ మాధుర్యంతో జటిలగీతాలను ఉర్రూతలూగించిన పోలీసు బాండ్. సుస్వరాలతో, కాడ్బరీనైట్‌లో చెయ్యిమందిపైగా ప్రేక్షకులకు విశేషానందం కలిగించారు. పేడుకల నిర్వహణలో ప్రముఖస్థానం వహించిన శ్రీ హామీద్ నయానీ మైక్ వద్దనుండి, సహజ హాస్య ధోరణిలో వివరణచేస్తూ ప్రేక్షకులను ఆనందవరవళుల్ని చేశారు. కాడ్బరీనైట్‌లోని విశిష్టత ప్రతిసటవం, బహుమానాలు పొందిందే రాష్ట్రంలోని ప్రధానవాడిజ్య సంస్థలు ఎాట్యముల హోటేలలో ఉత్తిర్ణులకు బహూకరించటమే. విలువగల బహుమతులు విశాఖంగా యిచ్చినది కాడ్బరీనైట్‌నకు హాజరైన ప్రతి పేక్షకునకు స్పెషల్ ఛాకొలెట్ ప్యాకెట్‌ను బహూకరించారు. మెసర్స్. కాడ్బరీ-ఫ్రై (ఇండియా) ప్రైవేట్‌లిమిటెడ్ సంస్థ. యీ ప్యాకెట్లు విరాళంగా యిచ్చింది.

ఈ ప్రదర్శనంలో నిర్వహించిన ప్రజ్ఞా పోటీలను శ్రీ హామీద్ నయానీ రికార్డు చేశారు. నిలోన్ రేడియోలో డిసెంబర్ 8వ తేదీనాటి రాత్రి గం. 9 లకు కాడ్బరీ ఎమెచ్యూర్స్ కార్యక్రమం ప్రసారమౌతుంది.

కాడ్బరీరాణిగా కుమారి ఆరిన్ స్టాన్లీని కిరీట ధారిణిగా చేశారు. కుమారి పద్మావిల్ గ్రామీణ బహుజనాభిమానం చూరగొన్న యువతిగా ఎన్నుకున్నారు.

కాడ్బరీస్ స్థ మార్కెటింగు మేనేజర్ శ్రీ ముంజి బహుమతి ప్రదానం చేశారు.

ఈ సందర్భంలో సుందరమైన సోవనీర్‌ను వెలువరించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన శ్రీ కె. కె. జకరియన్ అభినందనీయులు.

నగరంలో చిరస్మరణీయమైన కాడ్బరీ నైట్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, నవంబర్ 19

బంటరగరాలలోని నాట్యకళాప్రియులకు క్రిందటి శనివారంనాటిరాత్రి నిజాం దరాబాదులోని పెర్సివాలోటేలో జరిగిన గొప్ప వి.దువందర్భంలో—కాడ్బరీ నైట్ నృత్యోత్సవం చిరస్మరణీయమైంది.

రాగ మాధుర్యంతో జటిలగీతాలను ఉర్రూతలూగించిన పోలీసు బాండ్. సుస్వరాలతో, కాడ్బరీనైట్‌లో చెయ్యిమందిపైగా ప్రేక్షకులకు విశేషానందం కలిగించారు. పేడుకల నిర్వహణలో ప్రముఖస్థానం వహించిన శ్రీ హామీద్ నయానీ మైక్ వద్దనుండి, సహజ హాస్య ధోరణిలో వివరణచేస్తూ ప్రేక్షకులను ఆనందవరవళుల్ని చేశారు. కాడ్బరీనైట్‌లోని విశిష్టత ప్రతిసటవం, బహుమానాలు పొందిందే రాష్ట్రంలోని ప్రధానవాడిజ్య సంస్థలు ఎాట్యముల హోటేలలో ఉత్తిర్ణులకు బహూకరించటమే. చటూనీ విలువగల బహుమతులు విశాఖంగా యిచ్చినది కాడ్బరీనైట్‌నకు హాజరైన ప్రతి పేక్షకునకు స్పెషల్ ఛాకొలెట్ ప్యాకెట్‌ను బహూకరించారు. మెసర్స్. కాడ్బరీ-ఫ్రై (ఇండియా) ప్రైవేట్‌లిమిటెడ్ సంస్థ. యీ ప్యాకెట్లు విరాళంగా యిచ్చింది.

ఈ ప్రదర్శనంలో నిర్వహించిన ప్రజ్ఞా పోటీలను శ్రీ హామీద్ నయానీ రికార్డు చేశారు. నిలోన్ రేడియోలో డిసెంబర్ 8వ తేదీనాటి రాత్రి గం. 9 లకు కాడ్బరీ ఎమెచ్యూర్స్ కార్యక్రమం ప్రసారమౌతుంది.

కాడ్బరీరాణిగా కుమారి ఆరిన్ స్టాన్లీని కిరీట ధారిణిగా చేశారు. కుమారి పద్మావిల్ గ్రామీణ బహుజనాభిమానం చూరగొన్న యువతిగా ఎన్నుకున్నారు.

కాడ్బరీస్ స్థ మార్కెటింగు మేనేజర్ శ్రీ ముంజి బహుమతి ప్రదానం చేశారు.

ఈ సందర్భంలో సుందరమైన సోవనీర్‌ను వెలువరించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన శ్రీ కె. కె. జకరియన్ అభినందనీయులు.

సిల్క్ పరిశ్రమకు రక్షణ మరి మూడేళ్ళు కొనసాగింపు

న్యూఢిల్లీ, నవంబర్ 19

సిల్కు పరిశ్రమకు ఇస్తున్నరక్షణ మరో మూడేళ్ళపాటు, అంటే 1966 డిశంబర్ 31 వరకు కొనసాగించాలని టారిఫ్ సంఘం చేసిన సిఫారసుకు భారతప్రభుత్వం సమ్మతించినట్టు, అంతర్జాతీయవ్యాపారమంత్రిత్వశాఖ ఈరోజున పత్రికా ప్రకటన జారీ చేసింది. రక్షణ సుంకం రేటులో మార్పుండదు. టారిఫ్ సంఘం నివేదికపైన ప్రభుత్వ తీర్మానాన్ని ఈరోజున ప్రచురించారు.

కార్మికసంఘం సమోదు

హైదరాబాదు, నవంబర్ 19

హైదరాబాదులోని వజీర్ సుల్తాన్ పొగాకు కంపెనీ పనివారల సంఘం భారత కార్మిక సంఘాల చట్టం క్రింద సమోదైంది ఈ సంఘం అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా శ్రీయుతులు అమీరుద్దీన్, డి. మహాదేవ్ సింగ్ గారలు వ్యవహరిస్తున్నారు.

"దేవుడు-దేవాలయములు" కృతి సమర్పణోత్సవం

(ఆంధ్రభూమి విలేఖరి)

పొన్నూరు, నవంబరు 19

"అనాది మండి ధర్మ నిష్ఠాతులై, ధర్మోపదేశకులై మహత్తరమైన ఆధ్యాత్మిక శక్తి సంపన్నులై లోకానికి జ్ఞాన భిక్ష ప్రసాదించిన మహా మహులున్నవించిన మనదేశంలో నేడు, ఈ 20వ శతాబ్దపు ఉత్తరార్ధ భాగంలో, ప్రజలు పాశ్చాత్య నాగరికతా వ్యామోహంలో పడిన కారణంగా కర్మభ్రష్టులై నారు ధర్మచ్యుతి జరిగింది. అవిద్యా, అజ్ఞాన అంధకారములు అలముకొన్నాయి. నాస్తికత అంటువ్యాధివలె వ్యాపించింది. భౌతిక పదార్థ వాదుల కృత్యములకు నమ్ముతున్న ప్రజలు, దేవునినమ్మడంలేదు భక్తిలేదు. భగవంతుని ప్రజలు మరిచిపోతున్నారు. కారణం నిరయగు ప్రచారము లేకపోవడమే ధర్మహర్మ్యములలోనివారి నుండి, పూరిగుడిసెలలో నివసించేవారి వరకు ప్రచారం జరగాలి అందుకుగాను ఇలాంటి గ్రంథములు చాల అవసరం. ఇలాంటి మహత్తర గ్రంథమును రచించిన శ్రీ శ్రీ కృష్ణభగవాన్ ధన్యజీవి "అని గత రాత్రి శ్రీభావవారాయణ స్వామిసంస్కృత కళాశాల ప్రాంగణములో జరిగిన" దేవుడు దేవాలయములు" అనే గ్రంథ కృతి మహోత్సవ సభను ప్రారంభిస్తూ వేదాంత తీర్థ శ్రీ ధర్మాల సుబ్బరాయశాస్త్రి అభిప్రాయపడినారు.

"ఈ గ్రంథ రచనకు నన్ను ప్రోత్సహించిన మా కళాశాల మేనేజరు శ్రీ కె. వి. సి. చౌదరిగారికి, నాకు సహాయపడిన పాటి కళాశాల పండితులకు, విశేషించి, నాయందు ఆదరముతో నన్ను అభిమానించే పొన్నూరు పుర ప్రముఖులకు నాకృతజ్ఞత తెలుపుతున్నాను. మీ ఆదరాభిమానములు నాకు అడదడగా నున్న యీ మహత్తర సమయంలో అచిరకాలములో మరొక కృతిని రచించి. ఈ కళాశాలలో, మీ సమక్షములో ఇలాంటి మరొక మహోత్సవం జరుపవలసి నా అభిలాష, ఇందుకు మీ శుభాశీస్సులను, ఆశీస్సులను వేనవర్షదాకోరుతున్నాను."

తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ మల్లారామయ్య ఇలాఅన్నారు. "ఆధ్యాత్మిక చింతనాపరులైన మన పూర్వులు మంత్రశక్తి సంపాదించారు. అన్ని శక్తులలోనూ మంత్రశక్తి చాల గొప్పది. అలాంటి మంత్రశక్తినిపిపి ప్రస్తుతపు మనవారు దేవాలయములు నిర్మించారు ఐహికబంధములలో చిక్కుకొన్న ప్రాణికోటి. లోపలో కొంత సేపైనా ఈ దేవాలయములోనికి వెళ్ళి అన్ని మరచిపోయి, దైవచింతన పరులౌతారు. మనభోపాయంగా మన వాళ్ళు యీ నిర్మాణం చేశారు. ఇలాంటి దేవాలయముల గురించి విపులమైన గ్రంథం రచించిన శ్రీ కృష్ణభగవాన్ తన కావ్య కన్యను పెండ్లి పెద్దలమైన మన సమక్షంలో శ్రీ వి. రాధాకృష్ణమూర్తిగారి కిచ్చిపాణి గ్రహణంచేస్తున్నారు హైందవ సంస్కృతికి సజీవచిహ్నములైన దేవాలయముల చరిత్రను రచించిన ఈ రచయిత ధన్యుడు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అర్థిక సంఘ సభ్యులు శ్రీ సుంకరకనకారావు ఇలా ప్రసంగించారు:

"మోక్షప్రాప్తి మార్గాలలో మన పూర్వులు సంగీత నాట్యములను కూడ పేర్కొన్నారు" సంగీత జ్ఞానము భక్తి వినా, సన్మార్గము కలదె అని త్యాగరాజు అన్నాడు, అలాగే నాట్యంకూడ అయితే నేడు మన దేశంలో నాటకరంగము జీవములు చాల దుస్థితిలో ఉన్నాయి నాడు మహారాజు లెందరో వీటిని పోషించారు. నేడు ప్రభుత్వం ఈ బాధ్యత స్వీకరించింది, అయినా ప్రజల ప్రోత్సాహం కూడా కావాలి నాటక కళలో మన ప్రాచీనౌత్కృష్టతను సాధించి వాడు, వీటి ద్వారా ప్రజలలో ఆధ్యాత్మిక భక్తి భావాన్ని ప్రచారం చేయవచ్చును ఈ మహత్తర లక్ష్య సాధనకే మేము కృషి చేస్తున్నాము"

అనంతరం దర్శనాచార్య శ్రీ జమ్ముల మడక మాధవరామశర్మ ప్రసంగించారు మనదేశంలో దేవాలయముల నిర్మాణం ఎప్పుడు జరిగింది; ఎలాజరిగింది అనే వాదానికి కొందరు పౌరాణికులు అన్నారు. అది అర్థం యక్షపేరిలు ఆధారంగా, అగోళద్రష్టమైన మన ప్రాచీన ఋషులు నిర్మించారు గ్రామవాస్తు ఆధారంగా లోకకళ్యాణ కారకముగా ఆలయాలు నిర్మించారు. మన దేశంలోనేకాదు, అన్ని దేశాలలోకూడ ఆలయాలున్నాయి. వాటికాక విశిష్టమైన చరిత్రఉన్నది. పురాణకావ్యకమైన ఈ నూతన ప్రస్థానము హిందూమత సముద్ధరణకు ఎంతో తోడ్పడినది.

ఇలాంటి దేవాలయముల చరిత్రను, యువకులు, పండిత వంశపరంపరకు తెలిపిన శ్రీ కృష్ణభగవాన్ రచించడం ముదావహము

శ్రీ ఉపాసనా మాస్టర్ పడింటులవారు మిత్రులు. ఆప్తులు అయిన హిందూమత సముద్ధరణకు పుట్టినకారణజన్ముడు నేటివరకుఅయిన అదే చేస్తున్నారు అలాంటి పండితవంశంలో జన్మించిన భగవానులు ఇలాంటి ఉత్తమ గ్రంథం రచించుటము దావహము"

శ్రీ ముళ్ళపూడి సత్యనారాయణ అభ్యుదయ కవిత్వంపేరుతో భావకవిత్వం పేరుతో ప్రాకవారు సాహిత్యర్పట్టిజరుగుచున్నది. కవిత్వం విషయంలో మన దేశం కాని, దేశంలో మన రాష్ట్రంకాని తినిపోదు. అయితే బాలలకు ఉపయోగించే సాహిత్యం కావాలి అందుకు సాహిత్య అకాడమీ పూనుకోవాలి. అనువాద గ్రంథాలున్నా స్వతంత్ర గ్రంథాలు కావాలి. అందుకు పండితులు కృషి చేయాలన్నారు.

శ్రీ వింజమూరు రామమూర్తి తాను రచించిన "కంకణనిర్వాణము" అనే కావ్యం గ్రంథంలోని కొన్ని భాగాలు చదివి వినిపించారు ఆ గ్రంథమును శ్రీ కృష్ణభగవాన్‌కు సమర్పించారు.

కృతి కర్త శ్రీ శ్రీ కృష్ణభగవాన్ తమ కృతి కన్యను శ్రీ వెంట్ర ప్రగడ రాఘవకృష్ణమూర్తిగారికి సమర్పించారు

ఆంధ్రదేశ సాహిత్య అకాడమీ సభ్యురాలు శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ ఇలా మాట్లాడారు. "ఇదొక శోభనమైన సంఘటన దేవుడులేని దేశం కాని పాసలేని మానవుడు కాని కాదు సత్యధర్మాన్వేషణకు దేవాలయాలే నిలయాలు, నిజాలయములైనా ధ్యేయం ఒక్కటే దేవాలయములు మతమునకే కాక, లలితకళలకుకూడ నిలయములు ఇవన్నీ మానవుని సత్యాన్వేషిగా చేయు సాధనములే ఇలాటి దేవాలయముల చరిత్ర యీయుగంలో చాలఅవసరము హిందూమతోద్ధారకులైన శ్రీ ఉమామహేశ్వరుల కుమారులు "దీపంలో పుట్టిన దీపం" లాంటివారు వళలగ్రంథాలను అవలోకనంచేసి వ్రాశారు. ఇదొక అమృతభాండంలాంటిది. అమృతత్వసిద్ధికి మూలకందము"

శ్రీడి విపి ఆలార్య తమప్రవచంగంలో భౌతిక-ఆధ్యాత్మిక జీవనములో, నేటి అణుయుగంలో కూడ ఆధ్యాత్మిక వాదమే పైచేయి అయింది దీన్ని ఎవ్వరూ కాదనలేరు. భౌతికవాదులైన యోదరో తుదకు ఆధ్యాత్మికవాదాన్నే ఆశ్రయించారు. ఆధ్యాత్మికవాదముల సంగమములే దేవాలయములు. ఎవ్వరికీలేని ఆర్ష వాఙ్మయము, మనకున్నది. అదిమనకు నిధిలాంటిది ఇలాంటిది పండితులకు పాత్రుఅయింది. కాబట్టి పండితులు సంస్కృత వాఙ్మయములోని ఈ పవిత్రమైన మహత్తరమైన విషయాలను పండితులు తెలుగులోనికి అనువదించాలి. దీనికి శ్రీకృష్ణ భగవానుడే నాంది ప్రస్తావన చేశారు. అవ అన్నారు.

శ్రీకృష్ణభగవాన్ సభ్యులకు, అనాహుతులకు, అతిథులకు కృతజ్ఞతాభి వందనములు సమర్పించారు.

ఆనిబిసెంటు తపాలా బిళ్ళపై పుట్టిన సంవత్సరం పొరపాటు

న్యూఢిల్లీ, నవంబర్ 19 (పి.టి.ఐ.)

ఆనిబిసెంటు జ్ఞాపకార్థం ప్రకటించిన పోస్టు స్టాంపులపైన ఆమె జన్మసంవత్సరం 1847నకు బదులుగా 1837 అని పొరపాటున ముద్రించబడిందని పోస్టు, టెలిగ్రాఫ్ శాఖ డెప్యూటీమంత్రి శ్రీ బి. భగవతి యిచ్చిన లోక్‌సభలో అంగీకరించారు.

శ్రీ స్వెల్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానంయిస్తూ, రికార్డులలో తప్పుగా నమోదుచేయటం వల్ల ఈ పొరపాటు జరిగిందని తెలిపారు.

వచ్చే నెల రెండున బహుమతి బాండ్ల డ్రా

న్యూఢిల్లీ, నవంబర్ 19

వచ్చాలన బహుమతి బాండ్ల డ్రా డిశ 2న జరుగుతుంది. ప్రతి మూడునెలలకు ఒకసారి ఈ బహుమతి బాండ్ల డ్రా జరుగుతుంది. రూ. 100 విలువగలవి 20 వరుసలు, రూ. 5 విలువగలిగినవి 25 వరుసలు. మొత్తం 45 వరుసలు, దేశంలో వేర్వేరు ప్రాంతాలలో మొత్తం ఆరు సెంట్రాలలో డ్రా చేస్తారు ప్రతి సెంట్రలోనూ ఒక స్థానిక సంఘం పర్యవేక్షణ క్రింద ఈ డ్రా జరుగుతుంది. భారత ప్రభుత్వం ఈ స్థానిక సంఘాలను నియమిస్తుంది. బొంబాయి, కలకత్తా, మద్రాసు, న్యూఢిల్లీ, బెంగుళూరు, నాగపూర్, ఈ ఆరుకేంద్రాలతోనూ ఈడ్రాజరుగుతుంది.

రష్యా-అమెరికా సాంస్కృతిక సంబంధాల పునరుద్ధరణ

వాషింగ్టన్, నవంబర్ 19 (ఎయఫ్.పి.)

సోవియెట్ రష్యా-అమెరికా దేశాల మధ్యగల సాంస్కృతిక సంబంధాల మార్పిడి ఒప్పందమును పొడిగించే సందర్భంలో సంభాషణలు ప్రారంభించటానికి యింతవరకు ఎట్టి నిర్ణయము జరుగలేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు యిచ్చాళ్ళ చెప్పారు.

ఈ సంవత్సరాంతంతో ప్రస్తుత ఒప్పందం పూర్తియౌతుంది. ఎల్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ప్రెడరిక్ బార్గ్ హారన్‌ను, సోవియెట్ రష్యాలో గూఢచారి చర్యల ఆరోపణపైన అరెస్టు చేసిన అనంతరం మొదటి నిర్ణయం పరిణామం ఈ వారం మాస్కోలో ప్రారంభం కావలసిన సంభాషణలను ప్రెసిడెంటు కెన్నెడీ వాయిదా వేశారు శుక్రవారంనాడు ప్రొఫెసర్‌ను విడుదల చేశారు.

బాలల యువచిత్రకారుల పోటీ

సిద్దిపేట, నవంబర్ 19

సిద్దిపేట లలిత కళాసమితి రాష్ట్రంలోని బాలల, యువచిత్రకారుల చిత్రకళా ప్రదర్శనము జనవరి 1964లో జరపడానికి నిశ్చయించినది ఈ ప్రదర్శనం రెండు భాగములుగా యేర్పాటు చేయబడుతుంది ఒకటి బాలల విభాగం రెండవది యువచిత్రకారుల విభాగం బాలల ఉత్తమచిత్రాలకు నిర్ణీతవయస్సు ననుసరించి 20 బహుమతులు, ప్రశంసాపత్రాలు యువకళాకారుల ఉత్తమ కృతులకు 10 బహుమతులు ఇవ్వబడతాయి. బాలలు యువకళాకారులు తమతమ చిత్రములనుపంపి ప్రదర్శనము జయప్రదము చేయగలరని కళాసమితి కార్యదర్శి కోరుతున్నారు.

పోటీలలో పాల్గొనేవారు తమ చిత్రములను పంపవలానికి చివరితేది 1964 జనవరి ఒకటవ తేదీ ప్రదర్శనానికి వంపే చిత్రములకు యెలాటి ప్రవేశరుసుము లేదు. ప్రదర్శనానంతరం తమ చిత్రములను తిరిగిపంపడానికి తగినన్ని తపాలా బిళ్ళలను జత పరుచవలయును పోటీలో పాల్గొనే బాలల వయస్సు 6 సంవత్సరాల నుండి 16 సంవత్సరాలవరకు ఉండవలెను 16 సంవత్సరాలకు మించిన వారు యువచిత్ర కారులుగా పరిగణింపబడుదురు

ఒక పోటీదారు పది చిత్రముల వరకు పంపవచ్చును. చిత్రములు కాన్వాసులతో చేసినవికాక అన్నిరకములైన చిత్రములు పోటీకి అర్హములు.

"రూ. 10" కన్న తక్కువ పైబడి చిత్రాలు పోటీకి అంగీకరించబడవు. ప్రతి చిత్రము క్రింద చిత్రకారుని పూర్తిపేరు విలాసము చిత్రము పేరు వయస్సు వివరాలు తెలియ జేయాలి.

కార్యదర్శి, లలిత కళా సమితి, సిద్దిపేట మెదక జిల్లా అనే చిరునామాకు పంపాలి.

సమాచారశాఖ ప్రచార కార్యకలాపాలు

హైదరాబాద్, నవంబర్ 19

సమాచార, పౌర సంబంధాల శాఖ గత ఆగస్టులో నిర్వహించిన వివిధ ప్రచార కార్యక్రమాలను 3,63,450 మంది హాజరయ్యారు ఈనెలలో 187 చలనచిత్ర ప్రదర్శనలు నిర్వహించబడగా వాటికి మొత్తం 1 69 63 మంది హాజరయ్యారు. ఉగాదిలో ఏర్పాటు చేయబడిన 41 ప్రదర్శనలను 88,050 మంది, 146రాత్రి. వాటిని కార్యక్రమాలను 1.16 650 మంది తిలకించారు టిటిని జిల్లా బాలసంఘాలు నిర్వహించారు. మీరు 142 బహిరంగ సభలు, చర్చాగోష్ఠులు మొదలైన వాటిని కూడా ఏర్పాటుచేయగా 39,640మంది వాటికి హాజరయ్యారు.

గద్వాలలో ధన్వంతరి జయంతి

(ఆంధ్రభూమి విలేఖరి)

గద్వాల నవంబర్ 19

గద్వాలలోని అమృతాయుర్వేద మండలి వారు 13-11 63 వాడు సాయంత్రం 6 గంటలకు శ్రీ కృష్ణ మందిరంలో శ్రీ ధన్వంతరి జయంతి ఉత్సవాలు జరుపబడినవి ఈ సంవత్సరం జరు ఉత్సవ కార్యక్రమాలలో కేవలం వైదిక పూజార్చనలూ, ఉపన్యాసాలేకాక హైస్కూలు విద్యార్థుల చాటికా ప్రదర్శనను కూడా ఏర్పాటు చేయబడినవి.

ఈ సందర్భంలో యేర్పాటైన సమావేశమునకు గద్వాల మునిసిపాలిటీ అధ్యక్షులు శ్రీ నరసింహారావు అధ్యక్షతవహించారు అమృతాయుర్వేద మండలి సహాయ కార్యదర్శి శ్రీ వెంకోబారావు కోశాధ్యక్షులు శ్రీ మహాంతాళి ఎల్లప్ప డాక్టర్ సభాధ్యక్షునికి వక్తలకూ స్వాగతము పలికి పుష్పమాలలు వేశారు ధన్వంతరి ప్రార్థనతో సభలు ఆరంభమైనవి.

కర్నూలు నివాసులు శ్రీ డాక్టర్ ప్రకాశపరికి వెంకటసుబ్బయ్య శర్మగారు వివిధ వైద్య విధానములలో ఆయుర్వేదపు స్థానమును గురించి వివరించుచూ రోగనివారణంచే కూడా రోగ నిరోధమునకు ఆయుర్వేదం అత్యధికప్రాముఖ్యమిస్తుందన్నది అందరూ గ్రహించితే ఆయుర్వేదశాస్త్ర అభివృద్ధికి వైద్య వ్యాప్తికి యెక్కువ పరిశ్రమా, ప్రజాళి కలూ ఆలోచించవలసి వస్తుందన్నారు. ఆయుర్వేదం కేవలం చికిత్సా శాస్త్రమే కాకుండా మానవ జీవిత నిర్మాణ శాస్త్రమనీ, కేవలం బాహ్యశౌచముకన్న అంతఃకరణ పరిశుద్ధతకు అధిక ప్రాధాన్యమిస్తున్నదంటూ అందులోని స్వస్థచికిత్సా విశాదముల విపులీకరించి ఉపోద్ఘాతమూ, ప్రాతఃకాల వాహ్యాళి ఉష్ణరోగని వృద్ధికి పేవలెక్కువ ప్రభావములను వివరించారు.

స్థానిక శ్రీ రామకృష్ణాయుర్వేదాశ్రమ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీ కె. ప్రభాకరవర్ధన్ గారు ప్రతివానికి సులభ సాధ్యములైన చికిత్సా ప్రక్రియలు ఆయుర్వేదంలో గలవనీ కరక్కాయ వంటివాని వలని చికిత్సలతో యే విధంగా సామాన్య రోగములన్నీ నివారణ కాగలవో విపులంగా వివరించారు. ఆయుర్వేద వైద్యులు హానాటికి మార్పుచెందుతున్న కాలమానవరిస్థితులూ, రోగగతత్వాలూ, రోగితత్వాలనుకూడ ఆకళించుకుని అనుగుణంగా సవరణలు చేసుకొనవలసిన ఆయుర్వేదం నిరీక్షం అయేగతి పట్టుతుందనీ, ధన్వంతరి ఉత్సవాలతో పాటు "ఆసియా ఆరోగ్య సంస్థ ఉత్సవాలు" కూడజరపడం సముచితంగా వుంటుందనీ దేశంలోని పెద్దలు యీ విషయాలు ఆలోచించాలని అభ్యర్థించారు.

స్థానిక విద్వాంసులు శ్రీ అనంత రామవాచార్యులు "ఆయుర్వేదము-వేదాంతము"ల గురించి మాట్లాడుతూ ఆయుర్వేదాచార్యులైన ధన్వంతరి, విక్రమార్కుని ఆస్థానంలోని నవరత్నాలలోని ధన్వంతరిపక్కదు కాజాలరన్నారు. ఈ ఆయుర్వేద మహర్షి అయిన ధన్వంతరి అమృత కలశముతో పాటుగా పేర సాగరమథనంలో జన్మించిన ధన్వంతరి అయివుండన్నారు. వేదాన్యాయంలో అక్కడక్కడ యున్న మూలికలను సామాన్యులకు ఉపయోగార్థము తన పేర నొక నిఘంటువును నిర్మించాడని అదే ధ్వంతరీ నిఘంటువు ప్రసిద్ధమైనదంటూ అనిఘంటు కర్తయైన ధన్వంతరి చారిత్రక ధన్వంతరి అయి యుండునన్నారు

హైస్కూలు విద్యార్థులు ఆయుర్వేద లక్ష్మి అను పద్య కావ్య నాటికను ప్రదర్శించారు. పేనిక హైస్కూలు విద్యార్థులు భజన కార్యక్రమాలు నిర్వహించినారు మండలి కార్యదర్శి అభివ. దవలో పూజా మంగళ హారతులతో కార్యక్రమం పరిసమాప్తమైనది.

ఇంగ్లీషు మీడియంస్కూలు స్థాపనకు లక్ష విరాళం

ఇవ్వదలచిన అజ్ఞాతదాత

హైదరాబాద్, నవంబర్ 19 పి. టి. ఐ

గుంటూరు జిల్లాలో ఇంగ్లీషు మీడియం రెసిడెన్షియల్ స్కూలు స్థాపనకు స్థలాన్ని ప్రభుత్వం మంజూరు చేసే పరతుపై లక్ష రూపాయలు విరాళం ఇవ్వడానికి ఒక దాత వాగ్దానం చేశారనీ, ప్రస్తుతం తన పేరు వెల్లడించడం ఆ దాతకు ఇష్టంలేదని నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు తెలియ చేసారు.

ఈ విషయంపై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

ఇంగ్లీషు బోధించడానికి గాను, ప్రాథమిక పాఠశాలల్లో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు లేనిచోట్ల, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుని రసీదు ఒకరినైనా నియమించవలసినదిగా పాఠశాలల యజమానులను అదేశించినట్టు మరొక ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

గుంటుక సర్వయ్య పంతులు షష్టిపూర్తి

విద్యార్థినిధిని ఏర్పాటు చేసినట్టు ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 19

చేనేతోద్యమ విశారదుడు శ్రీ గుంటుక సర్వయ్య పంతులు షష్టిపూర్తి మహోత్సవం 17వ తేది ఉదయం పది గంటలకు పద్మశాలి భవన్‌లో మంగళ వాద్యములతో, వేద మంత్ర పఠనంతో ఆరంభమైంది. కమ్మల వండుగగా అలంకరింపబడిన వేదికపై శ్రీ సర్వయ్య దంపతులు ఉపవిష్టులై యుండగా బ్రాహ్మణులు ఆశీర్వాదం చేశారు. దాదాపు యాభై సంస్థల తరపున వారికి పూలమాలలు సమర్పించారు. శ్రీ కొండా లక్ష్మణ్ వారికి షష్టిపూర్తి సంఘం తరపున పూలమాలలు వేసి, నూతన వస్త్రాలు సమర్పించారు. తెలంగాణాలోని వివిధ జిల్లాల నుండి కూడ దాదాపు నూరువందలమంది అభిమానులు, చేనేత ప్రముఖులు ఉత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ కేశవతీర్థ స్వాములవారు యీ సందర్భంలో సందేశ సభసందేశాన్ని శ్రీ పి. వి. రామసర్వయ్య చదివారు.

శతావధానాన్ని సుపన్నకవి, శ్రీ పాట్ల బత్తిని నృసింహనారాయణకవి అభినందన పద్యాలు చదివారు.

శ్రీ పి. కనకయ్య పంతులు అభినందనపత్రం చదివారు.

శ్రీ కొండా లక్ష్మణ్ ఉపన్యసిస్తూ శ్రీ సర్వయ్య పంతులు చేనేత ఉద్యమానికి వివిధంగా మార్గదర్శకులైనవి వివరిస్తూ, వారి జీవిత చరిత్ర అందరు చేనేత ఉద్యమ చరిత్రయేనన్నారు. వారి పేర ఒక విద్యార్థి నిధి నేర్పాటుచేయవలసినదనీ, వారి జీవిత చరిత్రలోకూడిన అభినందన సంచికను త్వరలో వెలువరిచగలమనీ అన్నారు

క్రియుతులు బూరుల రామకృష్ణయ్య చెన్న జానోఫా, బత్తిన నారాయణరావు, మిట్టపల్లి మల్లయ్య, బి. హనుమంతరావు, పోలు వేరి నారాయణ, నరమాల లక్ష్మణ్, చిందం కనకయ్యశాస్త్రి, టి. లక్ష్మణ్

పాక్ విమానాలు భారత భూభాగం మీదుగా వెడితే చర్యలు గైకొనడానికి సిద్ధమే

లోక్ సభలో ఉప మంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 19 (పి టి ఐ.)

చైనాతో కుదుర్చుకున్న వైమానిక ఒప్పందంక్రింద పాకిస్తాన్ గనుక అనుమతిలేకుండా భారత భూభాగంమీదుగా తన విమానాలను పంపినట్టయితే దానిని "మన గగనసీమాతిక్రమణగా పరిగణించగలమని" లోక్ సభలో పౌర విమానయానశాఖ ఉప మంత్రి శ్రీ అహమద్ మహియొద్దీన్ నేడు చెప్పారు.

పాక్-చైనా వైమానిక ఒప్పందం క్రింద పాకిస్తాన్ విమానాలేవైనా భారత భూభాగంపైన అతిక్రమణ జరుపుతూ ప్రయాణించినట్టయితే వాటిని అడ్డగించడానికి ప్రభుత్వం సిద్ధమేనా అని శ్రీ హేమ్ బారువా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఉపమంత్రి పై విధంగా చెప్పారు.

ఢాకా— కాంటన్ విమాన సర్వీసుకు పాక్ విమానాలు ఏ మార్గాన్ని అనుసరిస్తాయో తన వద్ద సమాచారం లేదని అంతకుముందు ఉపమంత్రి శ్రీ హేమ్ బారువా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తమ భూభాగంమీదుగా పాక్ విమానాలు వెళ్ళడానికి ఇండియా అనుమతి నివ్వకపోయినప్పటికీ చైనాతో ఒప్పందం ప్రకారం విమాన సర్వీసును ప్రారంభించగలమని పాకిస్తాన్ విదేశాంగమంత్రి చేసిన ప్రకటనగురించి తమకు తెలుసునని ఆయన అన్నారు.

భద్రతా కారణాలవల్ల కొన్ని ప్రాంతాలను నిషేధ ప్రాంతాలుగా ప్రకటించడం జరిగినదని, రక్షణ మంత్రి అనుమతిలేనిదే ఏ విమానం కూడా ఆ ప్రాంతాలపై ఎగరకూడదని వీలులేదని ఈ నిషేధం అన్ని విమానాలకు వర్తిస్తుందని మంత్రి చెప్పారు.

శ్రీమతి రేణుచక్రవర్తి, విశ్వనాథ్ సమాధానమిస్తూ ఉపమంత్రి భారత భూభాగంమీదుగా విమానాలు నడుపుకోడానికి అనుమతిని కోరుతూ చైనా నుండి ఎటువంటి అభ్యర్థనరాలేదన్నారు.

పదవీ విరమణకు దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి నిర్ణయం

ప్రేటోరియా, నవంబర్ 19 (రాయిటర్)

దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి ఎరిక్ లో (72) ఈ సంవత్సరాంతానికి పదవీ విరమణ చేస్తారని నేడు అధికారికంగా ప్రకటించారు.

ఒక ప్రకటనలో "నవంబర్ 21 నాడు తమ జన్మదినమని, డిసెంబర్ 31 నాడు పదవీ విరమణ చేయాలన్న నా నిర్ణయాన్ని ప్రభావమత్రికి (పొలిటికల్ రిపోర్టర్లకు) తెలియపరచానని ప్రకటించడానికి ఇదే అనువైన సమయమని" అన్నారు.

దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానాన్ని గట్టిగా సమర్థిస్తున్నవారిలో లో ఒకరు. 15 సంవత్సరాలుగా ఆయన మంత్రిపదవులు నిర్వహిస్తున్నారు. దక్షిణాఫ్రికా దౌత్యశాఖలో ఆయన 40 సంవత్సరాలుగా పనిచేస్తూ ఒక పక్క నిర్వహిస్తూ ఉన్నారు.

ఆఫ్రికన్ దేశాలలో శ్రీమతి విజయలక్ష్మి పర్యటన

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్) నవంబర్ 19

ఇవరత్ అసెంబ్లీలో భారత ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్, స్వదేశానికి తిరిగి వస్తూ తోవలో, వివిధ ఆఫ్రికన్ దేశాలలో సుహృద్భావ పూర్వక పర్యటన చేయడానికి పన్నాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

డిసెంబర్ మొదటి వారంలో ఆమె న్యూయార్క్ నుండి బయలుదేరవలసి ఉంది లండన్‌లో అయిదు రోజులపాటు గడిపిన తరువాత ఆమె, సెనెగల్, మాలి, లైబీరియా, ఐవరీకోస్ట్, సిరాలియోన్, గినీ దేశాలలో పర్యటిస్తారు. ఆ తరువాత ఆమె స్వదేశానికి తిరిగి వస్తారు.

భిక్కనూరులో దొంగల బెడద

భిక్కనూరు, నవంబర్ 19

ఇక్కడ బండి రామయ్య యింట్లో దొంగలు పడి ఒక పెట్టె ఎత్తుకు పోయారనీ, ఆ పెట్టెలో యున్న డబ్బును తీసుకొని బట్టల పెట్టెను సిద్దప్పవరకవి రాజయోగి యింట్లో పడవేసి పోయారు. 2 సంవత్సరాలనుండి ఆ యింట్లో ఎవ్వరూ లేరు. ఈ అదేరాత్రి అనేక గృహాల తలుపులు గెంటుతూ డి నారాయణరెడ్డి యింటి కిటికీఊచలను వంచడానికియత్నిస్తున్న సమయంలో యింటిలో గల వారు గొడవ చెయ్యటంవల్ల పారిపోయారు పోలీసుల దర్యాప్తు జరుగుతూ ఉంది.

రష్యా పర్యటన ముగించి ఎస్. బి. గిరి నగరానికి రాక

హైదరాబాద్, నవంబర్ 19

మజ్దూర్ సంఘ నాయకుడు శ్రీ ఎస్ బి. గిరి సోవియెట్ రష్యా పర్యటనాన్ని ముగించుకుని యివ్వాళ హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.

శ్రీ ఎ. ఆర్. దేవరాజ్ నిరాహారదీక్ష

హైదరాబాద్, నవంబర్ 19 (ఎ.ఎస్ ఎస్)

మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆంధ్ర ప్రదేశ్ కార్మికులు మేజస్ట్రేటుల యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ ఆర్. దేవరాజ్ యివ్వాళ సోమాజిగూడలోని చీఫ్ ఇంజనీరు (జనరల్) కార్యాలయ ఎదుట నిరాహారదీక్షను ప్రారంభించారు యూనియన్ సభ్యుల కోరికలను సాధించటానికి ఆయన నిరాహారదీక్షకు పూనుకొన్నారు. ఇతర సభ్యులు ఈ నిరాహారదీక్షను కొనసాగిస్తారు.

మెక్సికో నూనెశుద్ధి కర్మాగారంలో బ్రహ్మాండమైన పేలుడు

మెక్సికోసిటీ, నవంబర్ 19 (ఎ యఫ్ పి)

ఉత్తర మెక్సికోనగరంలోని నూనె శుద్ధికర్మాగారంలో ఇవ్వాళ బ్రహ్మాండమైన పేలుడు సంభవించినందువల్ల మంటలు విస్తృతంగా వ్యాప్తిచెందినవి. పెక్కుమంది మృతిచెందివుంటారని విశ్వసించబడుతూ ఉంది.

ఈ నెల 24న దేవరకొండలో రైతు మహాసభ

దేవరకొండ, నవంబర్ 19

దేవరకొండలో ఈ నెల 24న రైతు మహాసభ జరుగుతుంది వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ బలరామరెడ్డి మహాసభకు అధ్యక్షత వహించారు. ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి మహాసభను ప్రారంభిస్తారు. అదేరోజు 4 గంటకు కాంగ్రెసు కార్యకర్తల సమావేశము, 5-30కు ఊరేగింపు 6-30కు బహిరంగ సభ జరుగుతుందని శ్రీ బి గోపాల్ రెడ్డి తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు మరి విలేఖరికి తెలియజేశారు ఈ నెల 11న వ్యవసాయం మార్కెటు కమిటీ ఎన్నికలు శ్రీ యం. కొండల్ రావు అధ్యక్షతన జరిగినవి. చింతపల్లి పంచాయతి సమితి మాజీ అధ్యక్షులు శ్రీ కందర్ప వారాయణ రెడ్డి ఏకగ్రీవముగా అధ్యక్షులుగా ఎన్నికైనారు.

ప్రభుత్వ స్థలాల అక్రమ ఆక్రమణ తొలగింపు బిల్లు

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 19 (పి టి ఐ)

ప్రభుత్వస్థలాల నుండి అక్రమ ఆక్రమణల తొలగింపునకై 1962వ సంవత్సరపు సవరణబిల్లును యివ్వాళ రాజ్యసభ ఆమోదించింది. తొలగించబడినట్టి వ్యక్తులు ప్రభుత్వస్థలాలను తిరిగి ఆక్రమించుకొన్న వారిని తొలగించటానికి స్టేటు అధికారులకు వారితో సరిసమానమైన హోదాగల కార్పొరేషన్ అధికారులకు, స్థానిక కమిటీలకు ఈ సవరణ బిల్లు విస్తృతాధికారములు యిస్తూంది.

ఈ చట్టము నవసరించి ఇవ్వబడిన అట్టి అధికారమును పురస్కరించుకొని యైనను ఎటువంటిచర్య తీసుకొనినను లేక ఎటువంటి చర్య తీసుకోనదలచినను, అట్టి వ్యయస్థానములుగాని లేక అట్టి ఇతర అధికారిగాని ఇన్‌జక్షన్ ఉత్తరువులు జారీ చేయకూడదని ఈబిల్లు విధిస్తూంది.

అట్టి తొలగింపును గురించియైనను అప్పీలు దాఖలోవటానికి నిర్ణయించిన గడువును 46 నుండి 40 రోజులకు తగ్గించారు.

ఈనెల 24న రైతు మహాసభ

దేవరకొండ, నవంబర్ 19

దేవరకొండలో ఈ నెల 24న రైతు మహాసభ జరుగుతుంది వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ బలరామరెడ్డి మహాసభకు అధ్యక్షత వహించారు. ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి మహాసభను ప్రారంభిస్తారు. అదేరోజు 4 గంటకు కాంగ్రెసు కార్యకర్తల సమావేశము, 5-30కు ఊరేగింపు 6-30కు బహిరంగ సభ జరుగుతుందని శ్రీ బి గోపాల్ రెడ్డి తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు మరి విలేఖరికి తెలియజేశారు ఈ నెల 11న వ్యవసాయం మార్కెటు కమిటీ ఎన్నికలు శ్రీ యం. కొండల్ రావు అధ్యక్షతన జరిగినవి. చింతపల్లి పంచాయతి సమితి మాజీ అధ్యక్షులు శ్రీ కందర్ప వారాయణ రెడ్డి ఏకగ్రీవముగా అధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఆకాశవాణి

గురువారం 21-11-63

హైదరాబాద్-ఎ

406.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ 6-30 సుప్రభాతం; కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి కేంద్రం) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ఈ మాసపుపాట: 7-20 సంగీత శిక్షణ (హిందీ) 7-30 లలిత సంగీతం: ఎస్. త్రిపుర సుందరి 7-45 లాల్గుడి జి. జయరామన్, జి శ్రీమతి వయొలిన్ 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 విజయవాడ వలె 8-30 విజయవాడవలె 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ 11-40 ఉన్నత పాఠశాలలకు (విజయవాడనుండి కేంద్రం) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికులకార్యక్రమము 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 సినిమారికార్డు చిత్రం విలయ విద్యాసులు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ వి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ వి వలె 2 30 ప్రసార సమాప్తి.

సా 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 చదల్ పసల్ ఉర్దూలో కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 మరాటీ శ్రోతలకు 7-30 హైదరాబాద్ వి వలె 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి కేంద్రం) 8-40 విరామ సంగీతం 8-45 అబ్దుల్ కరీంఖాన్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15ఉర్దూలో వార్తలు 10-00 లేఖ అఖ్తార్; తుమ్రీ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

మ 11-40 హైదరాబాద్ ఎ వలె 12-10 వీణాయుగళ సిలయవిద్వాంసులు 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 వీణాయుగళ సిలయ విద్వాంసులు 1-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణసూచన, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మన కర్తవ్యం 7-40 విరామ సంగీతం 7-45 హైదరాబాద్ ఎ వలె 8-45 లలిత సంగీతం 8-55 హైదరాబాద్ ఎ వలె 9 25 విరామసంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 10 35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ 6.30 సుప్రభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 చతురంగం 7-30 ఎస్. రాజం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 దేశభక్తిగేయాలు 8-30 సుందరవల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 9 00 ప్రసారసమాప్తి.

మ 11-30 రాష్ట్రగానం 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 భారత దేశం: చైనాభూతం 12-20 గానమధుర 12-30 కార్మికులకార్యక్రమము హైదరాబాద్ నుండి కేంద్రం) 1.00 సుందరవల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 చేటివిశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగం (హైదరాబాద్ నుండి కేంద్రం) 7-40 విరామసంగీతం 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి కేంద్రం) 8-40 లలిత సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 లలిత సంగీతం 10-00 సంగీత రూపకములనుండి పాటలు 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

కడప

252.1 మీ (1190 కిలోసైకిళ్లు)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసైకిళ్లు)

సా 6-00 నుండి రా 9-30 వరకు (హైదరాబాద్ మాత్రమే)

89 42 మీ (3355 కిలోసైకిళ్లు)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వలె 7.45 ప్రసార సమాప్తి.

60.02 మీ (4990 కిలోసైకిళ్లు)

8.00 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

నెహ్రూజయంతి సందర్భంగా నగరంలో బాలల దినోత్సవానికి గవర్నర్ శ్రీ శ్రీ నగేశ్ ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం.

మరి రెండేళ్ళలో అవినీతి నిర్మూలన

శ్రీ నందా పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 18 (పి.టి.ఐ)

దేశంలో విప్లవాత్మక పరిణామాలు ఫలప్రదం కావడానికి దోహదంచేయడం ద్వారా అత్యవసర పరిస్థితివల్ల ఉత్పన్నమైన సమస్యలు ఎదుర్కొనవలసిన దిగువ పరిపాలనా నిర్వహణాధికారులకు, ఇంజనీర్లకు శ్రీ నందా పేడిక్కడవిజ్ఞప్తి చేశారు.

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖల సమావేశాన్ని ప్రారంభిస్తూ అత్యవసర పరిస్థితివల్ల ఉత్పన్నమైన పరిస్థితి కంటే కష్టమైన పరిస్థితి మనకెన్నడూ తటస్థించలేదనీ, మనమందరం యావత్శక్తితో కృషి చేయవలసిన సమయమనీ అయినా మనమంతా చేస్తున్నామని అనిపించడం లేదని శ్రీ నందా అన్నారు.

"ప్రస్తుత పరిస్థితి తమకు సంతృప్తి కరంగా లేదని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎంతోసాధించాం సంతృప్తిపడమని ప్రజలకు చెప్పినందువల్ల లాభంలేదు" అని శ్రీ నందా అన్నారు.

రెండేండ్లలోగా అవినీతిని రూపుమాపగలమని పునరుద్ఘాటిస్తూ, అందుకు తగు విధంగా కృషిచేయవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇనుము, ఉక్కు పరికరాల దిగుమతి లైసెన్సు విధానం ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 19

కలకత్తాలోని ఇనుము, ఉక్కు కంట్రోలర్ లైసెన్సు ఇవ్వవలసిన పరికరాల దిగుమతుల లైసెన్సింగ్ విధానాన్ని భారతప్రభుత్వం ప్రకటించింది గతనెల నుండి వచ్చే మార్పువరకు ఈ విధానం వర్తింపులో వుంటుంది. ఈ పరికరాలను వాస్తవంగా ఉపయోగించే వారు (లఘుపరిశ్రమల యూనిట్లు, మెడ్యూలు కాని భారీ పరిశ్రమల యూనిట్లు) 68 అక్టోబరు—1964 మార్చి లైసెన్సింగ్ కాలానికి ఇనుము, ఉక్కు పరికరాల దిగుమతి కొరకు ఫారం 1 ఫారంలో మూడు ప్రతులలో తమ దరఖాస్తులను దాఖలుచేయాలి. వీటిని ఆయా పరిశ్రమలు, వాణిజ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టరు/ఎస్టేట్ ఇంజనీరు/కమ్యూనిటీ ప్రాజెక్టు ఆఫీసర్ (పరిశ్రమలు)కు పంపించాలి. ఇవి ఆయా అధికారుల 31-12-1963 తేదీలోగా చేరాలి. తమదరఖాస్తులు అడ్వాన్సు ప్రతి నొకదానిని మద్రాసు 10, చెట్ పేట, నెం. 15 ఎం.సి. నికల్స్ రోడ్డులోని అసిస్టెంటు ఐరన్ అండ్ స్టీల్ కంట్రోలర్ కార్యాలయానికి పంపాలి. ఆదాయపు పన్ను పేరిఫికేషను సర్టిఫికెటులేనులను దరఖాస్తు జతపరచాలి. ఇతర వివరాలను స్థానికపరిశ్రమలువాణిజ్యశాఖఅసిస్టెంట్ డైరెక్టర్ లేక ఎస్టేటుఇంజనీరు లేక కమ్యూనిటీ ప్రాజెక్టు ఆఫీసర్ (పరిశ్రమలు) నుండిపొందవచ్చు.

నీటిపారుదల శాఖ మంత్రి పర్యటన

నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి నవంబరు 23 వ తేదీన దేవరకొండ వెళ్తారు. ఆ సాయంకాలం వాటర్ వర్క్సుకు ప్రారంభోత్సవంచేసి, ద్రోణాచలం వెళ్తారు మర్నాడు పెద్దుర్తిలో పీరన్న చెరువుకు కొండుస్థానపనిచేసి, అక్కడనుండి చేతం చెర్ల వెళ్ళి అక్కడ జ్ఞానకుకు పారంభోత్సవం చేస్తారు. ఆ రాత్రి తిరిగి వీరు హైదరాబాదు చేరుకుంటారు.

రోదసీ యాత్రికులు ఖాట్మండూ పయనం

కలకత్తా, నవంబర్ 19 (పి. టి. ఐ)

సోవియట్ రోదసీ యాత్రికులు కెప్టెన్ వాలెంతినా తెరష్కోవా, మేజర్ ఆండ్రియన్ నికొలయేవ్, కర్నల్ పెలర్ బెకొవ్‌స్కీ ముగ్గురు నేపాల్ లో రెండు రోజులు పర్యటించే నిమిత్తం మహేంద్ర రాజు స్వంత విమానంలో ఖాట్మండూకు బయలుదేరారు కర్నల్ బెకొవ్‌స్కీ సతీమణి కూడా వారితో కలిసివెళ్ళారు

అంతరిక్ష యాత్రికులు వచ్చే గురువారంనాడు ఇక్కడకు తిరిగివచ్చి భారత పర్యటన కొనసాగిస్తారు.

వారికి ఇక్కడ విమానాశ్రయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ యం. యం బాను, సోవియట్ రాయబారి శ్రీ బెనదిక్టొవ్, కలకత్తాలో నేపాల్ కౌన్సిల్ జనరల్ మేజర్ జనరల్ థాపా, ఇక్కడ ఎక్సన్ దౌత్య కార్యాలయం సభ్యులువీడ్కోలు చెప్పారు.

రిజర్వు బ్యాంకు పరపతి విధానంలో మార్పులు

శ్రీ జి. యల్ మెహతా హర్షం

న్యూఢిల్లీ, నవంబర్ 18 (పి టి. ఐ)

రిజర్వు బ్యాంకు ఇటీవల పరపతి విధానం పట్ల భారత పారిశ్రామిక పరపతి, పెట్టుబడి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ జి. యల్. మెహతా నేడు ఇక్కడ హర్షం ప్రకటించారు. ఇది పెట్టుబడి మార్కెట్‌కు ప్రోత్సాహం కలిగించగలదని శ్రీ మెహతా అన్నారు.

శంకర్‌పల్లిలో మధ్యాహ్న భోజన పథకం

శంకర్ పల్లి, నవంబర్ 19

శంకర్ పల్లిలో ఈ నెల 14న జిల్లా పరిషత్ మిడిల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకానికి శ్రీ సాత సోమప్ప ప్రారంభోత్సవము జరిపి రి సమావేశములో పిన్నలు, పెద్దలు చాలా మంది పాల్గొన్నారు.

పంచాయతీ సమితి తీర్చేవెళ్లనుండి భోజన సామగ్రులు కొన్ని సరఫరా చేయబడినవి ఇతర సామగ్రుల విషయమై గ్రామ పెద్దలు ప్రతి నెలా చందాలు యివ్వగలందులకు అంగీకరించారు. ప్రతిరోజు వందయాభై మంది విద్యార్థులకు పైగా వసతి ఏర్పాటుచేయబడినది.

ఈ కార్యక్రమము ప్రతిరోజు ఉపాధ్యాయ వర్గమువారిచేనిర్వహింపబడును

జర్నలిస్టు నవలకు ఫ్రెంచి ఉన్నతబహుమతి

పారిస్, నవంబర్ 18 (రాయిటర్)

ఆర్మాండ్ లనూ అనే 50 ఏళ్ళ జర్నలిస్టు వ్రాసిన "సముద్రంలో ఆటపోటు" అనే నవలకు సాహిత్యంలో ఉన్నత బహుమతి లభించింది

శ్రీమతి లక్ష్మీనరసమ్మ కాలధర్మం

హైదరాబాద్, నవంబర్ 19

యోకాపాటల రచయిత నండూరి సుబ్బారావుగారి ధర్మపత్ని శ్రీమతి లక్ష్మీనరసమ్మ (65) మొన్న మధ్యాహ్నం ఐదిగంటన్నరకు చిక్కడపల్లిలో వారి అల్లుడిఇంట్లో కాలధర్మం చెందారు. ఆమెకు నలుగురు కుమార్తెలు ఉన్నారు

నల్లగొండ జిల్లాలో కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమ సమీక్ష

నల్గొండ, నవంబర్ 10 (ఎ. ఎస్. ఎస్)

స్థానిక కలెక్టరు శ్రీ కె. బి. లాల్ అధ్యక్షతక్రింద గతవారం జరిగిన జిల్లా సమన్వయకమిటీ సమావేశంలో నల్లగొండజిల్లాలో జరిగిన కమ్యూనిటీ అభివృద్ధికార్యక్రమాన్ని సమీక్షించారు.

ప్రణాళికా కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనటానికి, ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగం పటిష్టతను వృద్ధి చేయటానికి మరి నిర్మాణకర్తలను కేంద్రీకరించవలసినఅగత్యం వుందని జిల్లాకలెక్టరు చెప్పారు

ప్రజలకు అధికసౌకర్యాలు సమకూర్చటానికి ఉద్యోగులందరు సమర్పణభావంతో ఉత్సాహసాన్నకులై కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

19 బ్లాకులుగా విభజించబడిన నల్లగొండజిల్లాలో 19 పంచాయతిసమితులు ఏర్పాటైనవి సాధ్యమైనంత శీఘ్రంగా ప్రణాళికల ముసాయిదాలు తయారు చేయి చాలని నిర్ణయించారు.

డిసెంబర్ 15, 16న జహీరాబాద్ రైతు సమావేశం

జహీరాబాద్, నవంబరు 19

భూముల రెవిన్యూపైన అనావసర పన్నుల విధింపు చట్టానికి వ్యతిరేకంగా ఆందోళన జరపేనిమిత్తం, అవసరమైన చర్యలు తీసుకోవటానికి, జహీరాబాద్ తాలూకా రైతులసమావేశం డిసెంబర్ 15,16వ తేదీలలో యిక్కడ జరుగుతుంది.

బాగ్దాద్‌లో సిరియన్ రాజకీయనాయకులనిర్బంధం

లండన్, నవంబర్ 19

ఇరాక్‌లో సైనిక తిరుగుబాటు జరిగినప్పుడు బాగ్దాద్‌లో అరెస్టు చేసిన సిరియన్ రాజకీయనాయకులనువణగాగా సైన్యం తన నిర్బంధంలో ఉంచినట్టు తెలుస్తున్నది. ప్రెసిడెంట్ హఫీజ్, మైఖేల్ అఫ్లాక్ (బాత్ సోషలిస్టు పార్టీ సెక్రటరీ జనరల్) ప్రస్తుతం సైన్యం నిర్బంధంలో ఉన్నట్టు బైరూత్ వార్తా పత్రిక అల్ అఖ్బార్ తెలిపింది. పదవీచ్యుతుడైన ఇరాక్ ఉప ప్రధాని అలీసాలే అల్ సాదీ నేడు పశ్చిమ నుండి డమాస్కస్‌కు వెళ్ళడానికి యోచిస్తున్నట్టు తెలిపారు.

పార్టీ నాయకత్వం విషయంలో సంప్రతింపులు జరపడానికై తను డమాస్కస్ వెళ్ళడానికి యోచిస్తున్నానని ఆయన అన్నారు. ఇది ఇలా ఉండగా బాగ్దాద్‌లోని సిరియన్ నాయకులు డేముగా ఉన్నారని డమాస్కస్ నుండి వెలువడిన బాత్ పార్టీ ప్రకటన ఒకటి తెలుపుతున్నది. సిరియన్ దళాలు అప్రమత్తం చేయబడినట్టు మరో వార్త వల్ల తెలుస్తున్నది.

ఇరాక్ రక్షణమంత్రి జనరల్ సాలెహ్ మహదీ అమాష్‌ను సిరియన్ నాయకులు నిర్బంధంలో ఉంచినట్టు అల్ అఖ్బార్ పత్రిక వార్తద్వారా తెలుస్తున్నది.

ఇరాక్ బాత్ పార్టీలో రాజీ వాతావరణాన్ని ఉద్దేశించబడి. గత ఆదివారంనాడు మంత్రివర్గంలో జరిగిన మార్పుల ఫలితంగా అమాష్ విదేశాంగ మంత్రిగా పదవీ స్వీకారం చేసారు.

నిజామాబాద్ కళాశాల ఆర్టు సంఘ ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, నవంబర్ 18

స్థానిక గిర్రాజ్ ప్రభుత్వ కళాశాల ఆర్టు సంఘ విద్యార్థివిభాగానికి నిజామాబాద్ కలెక్టర్ శ్రీ వి. ఎన్. రామన్ ఇటీవల ప్రారంభోత్సవం చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మణ్ రావు ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు విద్యార్థిసంఘ అధ్యక్షులు శ్రీ ఓ. పల్లా ముఖ్య అతిథికి సుస్వాగతం చెప్పారు. సంఘ కార్యదర్శి శ్రీ వి. ఉమామహేశ్వరరావు ఆర్టు సంఘ నివేదికను సభలో చదివారు నిజామాబాదు కలెక్టర్ శ్రీ రామన్ తమ ప్రసంగంలో ఆర్టు అసోసియేషన్ ప్రాముఖ్యాన్ని విస్తారించి, విద్యార్థులకు వ్యక్తిత్వమైన పాత్ర పోషించవలసినదని విద్యార్థులకే పూర్తిగా కాలాన్ని వినియోగించవలసినదని విద్యార్థులకు హితవు చెప్పారు.

జహీరాబాద్‌లో ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం

జహీరాబాద్ నవంబర్ 19 (ఎ. ఎస్. ఎస్)

ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం ఈ నెల 14వ తేదీనాడు. పంచాయతిసమితి అధ్యక్షులు శ్రీ పి నరసింహారెడ్డి అధ్యక్షతక్రింద యిక్కడ జరిగింది. వెలుపురు ప్రముఖులు ఈసందర్భంలో ఉపన్యసిస్తూ శ్రీ నెహ్రూ మన దేశానికి గణనీయమైన మహాపురుషుని శ్లాఘించారు భరతుడు అయినకు తగిన గౌరవాన్ని ప్రసాదించాలని పార్థి చారు

నేటి బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ

(2వ పేజీ తరువాయి)

పదవిలో ననుసరించి నిర్ణయించుకొనవలసి ఉంటుందని తెలియ వచ్చినది.

కన్సర్వేటివ్ పార్టీ నాయకుని నిర్ణయించుకొనడం ఒక చిత్రమైనతంతు ఈ నాయకుడు ప్రధాన మంత్రి కావడానికి గాని, ప్రతిపక్షనాయకుడు కావడానికిగాని అవకాశం ఉంటుంది. ఎవరిని ఎన్నుకొనాలి అనే విషయం గుంభితంగా పార్టీ పెద్దల అభిప్రాయాలను తెలిసికొన్న తర్వాత నిర్ణయం అవుతుంది. ఇది పూర్వంనుంచి వస్తున్న ఆచారం. బహిరంగంగా నాయకత్వానికి పోటీ పడడం అసభ్యమని కన్సర్వేటివుల అభిప్రాయం. అందుచేత ఒకడొరుల గుణాలను లోటుపాట్లను అందరి సమక్షంలోను చర్చించడంకాని, వోట్ల కొరకు కాన్వాస్ చేసికొనడంగాని, వీరి పక్షం యెంతమంది, వారి పక్షం యెంతమంది అని వోట్లు లెక్కపెట్టడంగాని, వారికి సమ్మతంకాదు. ఇలాగు బహిరంగంగా వాదులాడుకొనడంవలన నలుగురిలోను నవ్వులపాలవుతామని వారు భయం. 1957లో పార్టీ నాయకత్వం మారినప్పుడు పార్టీలోని ప్రధాన వ్యక్తుల అభిప్రాయాలు క్లబ్ మీటింగులలోను, ప్రయివేటుభవనాలలోను తెలిసికొని చడిచప్పుడు కాకుండా క్రొత్త ప్రధాని పాత ప్రధాని దగ్గరనుంచి నాయకత్వం స్వీకరించాడు. బయట వాళ్ల మాట అటుంచి కొందరు పార్లమెంటు సభ్యులైన పార్టీ మెంబర్లకే నాయకత్వంలో మార్పు జరగబోతున్నదన్న సంగతికూడా తెలియకుండ అంతా నిర్ణయం అయిపోయినది.

ఈ యేటి సందడి

ఈ యేడు సూత్రం సందడి యెక్కువగానే అయినది. బ్లాక్‌పూల్ పట్టణంలో జరిగిన కన్సర్వేటివ్ సమావేశం ప్రారంభమయినప్పటినుండి క్రొత్త నాయకుని కొరకు అన్వేషణ తీవ్రంగానే రూపు దాల్చినది. మాక్మిలన్ అంటే కిట్టనివారికి హెయిల్ షామ్ తాను నాయకత్వం పొందుతానే నమ్మకంతో తన అనుచరుల సందరను తనకు సహాయపడవలసినదని ఆవేశపూరితంగా కోరుకొని, నాయకత్వాన్ని అభిలషించే మిగతా పార్టీ పెద్దలనుకూడా అట్లు ప్రవర్తించవలసినదిగా సూచించారు.

కాని నాయకత్వాన్ని ఆపేక్షించిన మిగిలిన పార్టీపెద్దలు ఆసూచనను అంగీకరించలేదు, అందులోనూ ప్రధాన పురుషుడైన శ్రీ ఆర్. ఎ బట్లర్ ప్రధాన మంత్రి తరపున పనిచేస్తున్నప్పటికీ పార్టీ సభ్యులను తనవైపు త్రిప్పుకొనడానికి తనకున్న అవకాశాన్నికూడా వినియోగించుకోలేదు. వ్యక్తిగతంగా స్వప్రయోజనానికి ఉపయోగించుకొనడానికిబదులు శ్రీ బట్లర్ కన్సర్వేటివ్ పార్టీ ఇదివరలో నెరవేర్చిన ఘనకార్యాలను గురించి, భవిష్యత్తులో సాధించదలచుకొన్న విషయాలను గురించి నెమ్మదిగా సహేతుకంగా, చక్కగా వివరించారు.

విదేశాంగ కార్యదర్శిగావున్న లార్డ్ హ్యూమ్ శ్రీ బట్లర్‌ను బలపరుస్తూ హెయిల్ షామ

మత్స్య పారిశ్రామికుల పరిస్థితిని మెరుగుపరచాలి

తూర్పు గోదావరిజిల్లా కార్యకర్తల సమావేశంలో తీర్మానాలు

కాకినాడ, నవంబర్ 19

ఈనెల 18వ తేదీన కాకినాడ శ్రీ అన్నాబత్తుని సమాజమందిరంలో, తూర్పు గోదావరి జిల్లా, మత్స్య పారిశ్రామిక కార్యకర్తల సమావేశము, శ్రీ తిరుమాని, సత్యలింగంనాయకర్ అధ్యక్షతన జరిగినది. మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, వారి సిబ్బంది పాల్గొనగా వారు జిల్లాలోని అన్నిగ్రామాలనుండి సుమారు 200 మంది కార్యకర్తలు సభకు విచ్చేశారు.

'వాహిని' పత్రిక సంపాదకులు శ్రీ పల్లాడి స్వామిగారు, సభా ప్రారంభోత్సవం చేస్తూ, వేటపై నిషేధం, వల్లుల నిషేధంపై నిరసనతెలుపుతూ, పెద్దాపురం తరగతిగా మత్స్య పారిశ్రామికులను పరిగణించవలసినదిగా కోరారు.

శ్రీ కొడ్డు పులిగోపాలరావు కాష్ట్ర మత్స్యపారిశ్రామిక సంఘం కార్యదర్శి వేట నిరోధములపై విధించియున్న వల్లులు, నిషేధము, యీ స్కీములను కొల్లేరు ఉప్పేటులలో ప్రారంభించి పని లగాయితు, వేటనిరక్షణ జరుగుచున్న తీరును, అందలి లోపములను వివరించారు. యీ స్కీములు విజయవంతం అవ్వాలంటే వ్రస్తుతం విధించిన వల్లులు నిషేధాలం విరమింపాలని కోరారు.

శ్రీ జె.వి.హెచ్. దీక్షితులు (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్)గారు, 1860 నంబరు ఫిషరీస్ ఆక్టు ప్రకారం యీ స్కీము లమలుజరుపబడుతూందని వల్లులు వెల్లించినవాడే ప్రభుత్వం యికరణ్రా మత్స్య పారిశ్రామికులకు తగు సౌకర్యాలు కలుగజేయుటకు వీలు అవుతుందని ఉద్బోధించారు.

శ్రీయుతులు. పొన్నమండ రామచంద్రరావు. యస్. వెంకటరావు. అంగాని శ్రీ రామచందవర్మ,లంకవత్యం టోలేటిదేశాలు. అరదాగా నరసింహమూర్తి మొదలైనవారు సమావేశంలో ప్రసంగించారు.

ఈ దిగువ తీర్మానాలు సభవారు ఆమోదించారు.

తీర్మానములు

మత్స్యపారిశ్రామికుల బ్రతుకు—తెరువు కాపాడుటకుగాను, ఆంధ్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖవారి జీవో 80-3-68 వ తేదీగల నెం 550 ఉత్తర్వులను వెంటనే రద్దు పర్చవలసినదిగా యీ సభవారు తీవ్రంగా తీర్మానించడమైనది.

ఇటీవల జలాశయములకు "లీజు" సామ్ము ను అధికముచేయుచున్నారు. అట్లుగాకుండా మునుపటివలెనే ఆనగా 5 సంవత్సరాల వరకు అదాయముమీద "లీజు" సామ్ము మ తక్కువగా నిర్ణయించి, పశాలములో "లీజు ఆర్డరు"లను సొసైటీలకు అందజేయవలసినదిగా యీ సభవారు ప్రభుత్వము వారిని కోరడమైనది.

సొసైటీల ఆర్థిక స్తోమతను వృద్ధి చేయుటకుగాను, అయా ప్రాంతీయ "ఫ్రై" నిర్వహణలను, అయాసొసైటీ లకు "లీజు" పద్ధతిని యిచ్చుటకు ప్రభుత్వము వారు తగుచర్యలు తీసుకొనవలసినదిగా యీ సభవారు తీర్మానించడమైనది.

తుఫానులో చిక్కుకుని, ప్రాణాపాయములకు గురి కాకుండా, ముందుగానే వాతావరణ సూచనలను, మత్స్య పారిశ్రామికులకు అందజేయుటకుగాను, కోస్తా తీరప్రాంత గ్రామములలో కమ్యూనిటీ రేడియో పెట్టులను, ప్రభుత్వము వారు ఏర్పాటు చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా కోరారు.

మత్స్య పారిశ్రామికులు, హరిజన, గిరిజనులంతా నిర్వవిధముల వెనుకబడియుండుటచే, వీరిని అనగా అగ్నికుల క్షత్రియులు, ఓడలబలు, జాలరు అను పెద్దాయిల్లు తరగతిగా పరిగణించవలసినదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

వివరణంగా పెరిగిపోతున్న పైలాను నూలు ధరలను అదుపులో నుంచి మత్స్య పారిశ్రామికులకు ఎ గోదావరి జిలాలలో వేటకనువైన నెం. 1, 2 3 పైలాను నూలును, కోస్తా తీరప్రాంతాలలో వేటాడుటకు నం. 4,5,6 పైలాను నూలును సిమెంటు ప్రధాలలో వేటకమవెన నెం 1 1/2 పైలాను నూలును, డి మరవావలపై వేటాడు పాంకు నం 4,5 6 పైలాను నూలును సబ్సిడి పద్ధతిపై సమృద్ధిగా అందజేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

గ్రస్తతంలో విపరీతంగా పెరిగిపోతున్న ఆహార పదార్థ ధర వరలను అదుపులో పెట్టుటకు గాను తగు చర్యలు తీసుకొనవలసినదిగా వినతిపత్రం వారిని యీ సభవారు కోరుతున్నారు.

సముద్రంలో ప్రాణాన్ని పణంగా పెట్టి చేయుచు జీవనానికి పోరాడియ పడే సున్నపు గుల్లపై విధించిన పన్నును వెంటనే రద్దు పర్చాలి

మత్స్య పారిశ్రామికులు సముద్రపు వేటలో రేవులు కాటువల్ల కలిగే వ్యాధులకు తగిన మందులు ఆసుపత్రులలో లేవు కావున యీ జ్యాములకు అవసరమైన మందులును సరఫరాచేయ వలసినదిగా పారిశ్రామికులకు అందుబాటులో ఉండునట్లు ఏర్పాటు చేయాలి.

మత్స్య పారిశ్రామికులు ఆర్థిక సామాజిక సాంస్కృతికరాజకీయఅభివృద్ధి పొందించుటకుగాను, ఆయా గ్రామములలో పాఠశాలలు, ఆసుపత్రులు, రోడ్లు, త్రాగునీటి సరఫరా, లైటింగ్, మురికి వేటల నిర్మూలన. గృహనిర్మాణ సరఫరములు, సహకార కేంద్రములు అమలు జరుపవలసినదిగా యీ సభవారు ప్రభుత్వం వారిని కోరడమైనది.

కోస్తాతీర ప్రాంతమందలి మత్స్య పారిశ్రామికులు తరతరాలుగావుంటూ యున్న యిండ్ల స్థలములకు 'పట్టాలు' మంజూరు చేయించాలి.

మార్కెట్టులలో చేపలఅమ్మకముపై విధించియున్న పన్నును వసూలుచేసుకొను హక్కును ఆయా పరిపరప్రాంతాలు ఫిషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీలకు లీజు పద్ధతిపై యిచ్చుటకు ఏర్పాటైన ప్రభుత్వ ఉత్తర్వును అమలు జరిపించవలసినదిగా ప్రభుత్వం వారిని యీ సభవారు కోరడమైనది.

ప్రభుత్వంవారితో సంప్రదింపులు జరుపుటకుగాను, యీ క్రిందివారిని కార్యకార వర్గముగా యెన్నుకున్నారు.

శ్రీ అంగాని శ్రీ రామచంద్ర వర్మ శ్రీ బి.పి. గోపాలరాజు. శ్రీ మల్లాది స్వామి, శ్రీ లంకే వెంకట్రావు శ్రీ ఓలేటి దేశాలు, శ్రీ పెనింగు రామకృష్ణ మూర్తి.

రాష్ట్ర మహాసభలు

రాష్ట్ర మత్స్య పారిశ్రామిక మహాసభ జరుపుటకుగాను, యీదిగువ వారిని అహ్వాన సంఘంగా నిర్ణయిస్తూ రాష్ట్ర మహాసభను డిశంబరు నెలాఖరువారంలో జరుపుటకు నిర్ణయించడమైనది.

ప్రెసిడెంట్: శ్రీ అంగాని శ్రీ రామచంద్రవర్మ. వైస్ ప్రెసిడెంట్స్: శ్రీ పొన్నమండ రామచంద్రరావు, శ్రీ పెదపింగు జాగేశ్వరరావు. కార్యదర్శి: శ్రీ వి. పి. గోపాలరాజు సహాయ కార్యదర్శులు: శ్రీ పల్లాది స్వామి శ్రీ తిరుమాని సత్యలింగం నాయకర్. కోశాధికారి: శ్రీ మల్లాదిస్వామి.

వీరుకాక మరో 14 మంది సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

శ్రీ లంకే వెంకట్రావు వందనసమర్పణంతో సభముగిసింది.

కైరాన్ వ్యతిరేక ఆరోపణలపై దర్యాప్తు

దాస్ కమిషన్‌కు పూర్తి స్వేచ్ఛ ఉన్నదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 19 (పిటిఐ)

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ వ్యతిరేక ఆరోపణలపై ఏ విధంగా నైనా దర్యాప్తు జరిపే స్వేచ్ఛ దాస్ కమిషన్‌కు ఉన్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు రాజ్యసభలో అన్నారు.

రహస్యంగాగానీ, బహిరంగంగా కానీ ఏ విధంగా నైనా దాస్ కమిషన్ దర్యాప్తు జరపవచ్చని ఆయనన్నారు.

న్యాయానికి సైతం భంగకారిగా తయారయి ఉద్రిక్త పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉండడంవల్ల కైరాన్ వ్యతిరేక ఆరోపణలపై రహస్యంగా దర్యాప్తు జరిపించవలసినదని రాష్ట్రపతికి వ్రాసిన లేఖలో మాచించానని ప్రధానిఅన్నారు

కైరాన్ వ్యతిరేక ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ దర్యాప్తును గురించి ప్రధాని రమ లేఖలో ప్రస్తావించడమూ ఆయనకు "యోగ్యతావత్రాలు"నివ్వడం అక్రమమని ప్రతిపక్ష సభ్యులు అన్నారు

ఈ దర్యాప్తు సమయంలో అధికారం నుండి కైదొలగవలసినదిగా కైరాన్‌ను ఎందుకు కోరలేదని ప్రశ్నించగా సక్రమంగా దర్యాప్తు జరగదని భయపడవలసిన పనిలేదని ప్రధాని సమాధానమిచ్చారు. అధికారం నుండి తొలగించడమంటే తీర్పుచెప్పడానికి ముందుగానే ఆయన పై వచ్చిన ఆరోపణలను అంగీకరించినట్టు అవుతుందని ఆయన వివరించారు.

5 కోట్ల రక్షణ సామగ్రికి ఆర్డర్లు

న్యూఢిల్లీ, నవంబరు 19 (పి. టి. ఐ)

గడచిన కొద్ది నెలలలోను 5 కోట్ల రూపాయలకుపైగా విలువగల రక్షణ పరికరాలకు, దేశంలోని సివిల్ కార్ఖానాలకు, ఆర్డర్లు నేరామని, రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ రఘురామయ్య, రాజ్యసభలో శ్రీ శీతారామ్ జైపూరియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా నేడు తెలియజేశారు.

రక్షణ పరికరాలకు, దేశంలోని ప్రైవేట్ కార్ఖానాగారాలకు ఆర్డర్లు యివ్వటం గట్టి శ్రద్ధ వహించడానికిగాను, సిమ్లాలో ఒక ప్రత్యేక డైరెక్టర్ జనరల్ పోస్టును సృష్టించామని, అమెరికా, బ్రిటన్‌లనుంచి వచ్చిన నిపుణుల సిఫారసుపై యీ పదవి సృష్టించామని, శ్రీ రఘురామయ్య తెలియజేశారు.

నెహ్రూ ఆహ్వానానికి సిరిమావో అంగీకారం

సిలోన్ అబ్జర్వర్ ప్రకటన

కొలంబో, నవంబర్ 19

సింహళంలోని భారతీయులసమస్యపై చర్చలు జరిపేనిమిత్తం ఢిల్లీకి రావలసిందిగా కోరుతూ ప్రధాని నెహ్రూ పంపిన ఆహ్వానాన్ని శ్రీమతి సిరిమావో అంగీకరించినట్టు సిలోన్ అబ్జర్వర్ పత్రిక నేడు తెలిపింది.

అఖిలభారత భారతీయ క్రైస్తవ మహాసభలు

హైదరాబాద్, నవంబర్ 19

అఖిల భారత భారతీయ క్రైస్తవ మహాసభ యీ నెల 15 16 తేదీలలో మద్రాసులో జరిగినది ఆంధ్ర ప్రదేశ్ క్రిస్టియన్ వెల్‌ఫేర్ అసోసియేషన్ తరపున ప్రొఫెసర్ సి. ఎ. ఆదమ్స్ మరి ముగ్గురు ఈ సభకు హాజరయ్యారు.

1964 సంవత్సరానికి మద్రాసు నుండి శ్రీ కె.ఎం. చెరియను అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు ఆంధ్రనుండి శ్రీ డి.వి దేవేందర్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. డాక్టర్ ఎం. సంతోషము మద్రాసునుండి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

ప్రొఫెసర్ సి. ఎ. ఆదమ్స్ శ్రీ సి.ఇ. ఆండ్రూస్ ఆంధ్రప్రదేశ్ నుండి కార్యనిర్వాహక మెంబర్లుగా ఎన్నుకోబడ్డారు. వారు ఆంధ్రప్రదేశ్‌లో ఈ సభతరపున ఆర్గనైజర్లుగా పనిచేస్తారు. శ్రీ పి.ఎం. జాన్, శ్రీ జయానంద్ సభకు హాజరయ్యారు.

తీర్మానములు

మన దేశముపై దండెత్తి వచ్చిన చైనావారినిఅరికట్టుటకు భారతక్రైస్తవులందరు పాల్గొనవలసిన దేశ భద్రతకార్యక్రమాలలో పాలు పుచ్చుకొని పాటుపడాలి.

రాజకీయాలలో అన్ని రంగాలలో భారత క్రైస్తవులందరు పాల్గొని మన అఖండ భారతదేశపు పండిత జవహర్ లాల్ నెహ్రూగారి హస్తాలను బలపర్చి ఆయన నాయకత్వాన్ని పెంపొందించాలి

వాణిజ్య భూమి

హైదరాబాద్, మద్రాస్ షేర్ మార్కెట్లలో పరిమిత వ్యాపారం

హైదరాబాదు, నవంబర్ 19 (పిటిఐ)

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు వ్యాపారం ఒక ఆజమ్‌జాహి మిల్స్ వాటాలకు మాత్రమే పరిమితమైనది. ఈ మిల్స్ వాటాల ధర 50 నయాపైసలు తగ్గింది.

ముగింపు ధరలు

ఆర్థి నరీ:- ఆజమ్ జాహి 68-00 డి.సి ఆర్. 79-00, యం.యస్.కె. 1-62, నర్ సిల్క్ 10-56, ఉస్మాన్ షాహి 53-00, సూర్యలక్ష్మి 2-500, నిర్మూర్ పేపర్ 14-62, కెమికల్ ఫార్మాస్యూటికల్స్ 23-00, కెమికల్ ఫెర్టిలైజర్స్ 9-00 బయోకెమికల్ 4-06, నిజామ్ సుగర్ 59-00, సింగరేణి 9-75, వజీర్ సుల్తాన్ 35-00, తుంగభద్ర ఇండస్ట్రీస్ 9-25, ఆస్బెస్టాస్ సిమెంట్స్ 28-00, రోలర్‌ఫ్లోర్ 4-50, పాటరీస్ 12-00 వజ్రమ్ సిమెంట్స్ 100-00, ఇండియన్ డేటవేటర్స్ 50-00; ఆటోఫిన్ 50-00 అల్విన్ మెటల్స్ 12-75, హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ 31—00, మోడ్రన్ ఇండియా 2-50.

ప్రిఫరెన్స్:-ఎన్.ఎస్.రైల్వే 6 శాతం 210-00, 6 శాతం 224 00, నిజామ్ సుగర్ 6 శాతం 101-00, 4 శాతం 15-00. నిర్మూర్ పేపర్ 6 శాతం 88—00; వర్ సిల్క్ 6 శాతం 125-00, వజీర్ సుల్తాన్ 95-00, ప్రభుత్వరుణాలు

సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ రుణం 4 1/2 శాతం 1974-99-31, 4 1/4 శాతం 1970 98-12, 4 1/4 శాతం 1972-97-74, 4 శాతం 1987-92-00, 4 శాతం 1968—97—00 4 శాతం 1969—97—00, 4 శాతం 1971-96-50, పూర్వహైదరాబాద్ ప్రభుత్వరుణం 04 శాతం 1967-97.00 1968—97—00, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బాండ్లు 4 1/2 శాతం 1970-92-00.

మద్రాస్ మార్కెట్

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు కూడా వ్యాపారం మందకొడిగా సాగింది మూడు కంపెనీల వాటాలకు మాత్రమే వేటి వ్యాపారం పరిమితమైనది. పంచదార మిల్లులు, అకుతోటలు, టెక్స్‌టైల్స్ కంపెనీల వాటాలపై అసలు వ్యాపారమే జరగలేదు.

ఇండియా సిమెంట్స్ వలనే రాల్టియా సిమెంట్స్ వాటాల ధర కూడా 5 నయాపైసలు పడిపోయింది.

ముగింపు ధరలు

దక్కన్ సుగర్స్ 12-37, బ్లూమౌంటయిన్స్ 2-65, కొచ్చిన్ మలబార్స్ 6-20, కన్సాలిడెటెడ్ కాఫీ 21-55 పెచర్ లానివాలి 4-65, పెరియకర మలై 3-43 లక్ష్మి 185-50, మధుర 33 90, సౌత్ ఇండియా విస్కోస్ 147-50, తిరువాన్కూర్ రేయన్స్ 27-50. అల్యూమినియం ఇండస్ట్రీస్ 19-75. ఆశోక్ లెల్యాండ్స్ 7-37, రాల్టియా సిమెంట్స్ 13-05, ఇండియా సిమెంట్స్ 5-60, మెట్టూర్ కెమికల్స్ 13-20.

రొఖ్ఖ్ండజాబితా

సెక్యూరిటీలు:-భారత ప్రభుత్వరుణాలు 4 1/2 శాతం 1985- 100.00, 4 1/2 శాతం 1986 -- 100-00, మద్రాస్ ప్రభుత్వరుణాలు 4 1/4 శాతం 1970—98.60 4 1/4 శాతం 1972 98-65, 4 1/2 శాతం 1974— 98-88

బ్యాంకులు:—ఇండియన్ బ్యాంకు 157-50 ఇండియన్ ఓవర్ సీస్ 148 00, పంజాబ్ నేషనల్ 01.20.

వంచదార మిల్లులు: — ఆంధ్రా 17 94, బారేలి 112 0, ఇండి 98-15, కె సి. సి 23 90 మైసూర్ 46 75.

టర్బర్: — పైలాస్ 6-20. మలబార్ 15 02, రాజాగిరి 21-10 వైనాడ్ 33 75.

తయారు:- దేవళాల 24 60 హైదరాబాదియా 12 60 హైలాండ్ 15 67 నాదనపల్లి 29-80 పార్క్ వైడ్ 27-50, పేర్ మోడ్ 20-50, యునైటెడ్ నీలగిరి 23 80.

అయాకట్ కాఫీ:- చెట్టా 4.50, కిట్ కొటార్ 5-30. వాటర్ ఫాల్ 2-45

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 15-62, పిరేంబు 70.42

కెమికల్స్:- పెరియార్ ఆల్కలీస్ 233 50 టాంక్ హామ్స్ 281-50, కొయింబత్తూరు కాటన్ 169-00, కోయి బత్తూరు వయిసీర్ 259 50, ధనలక్ష్మి 216-60, మెట్టూర్ 299-00 ప్రీమియర్ 280, రాజలక్ష్మి 97-50 వసంతి 276-00, వెంకటేశ్ 150-00.

సిమెంట్స్:- ఒరిస్సా 15-56.

రవాణా:— స్టాండర్డ్ మోటార్స్ 10-50, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 229-00.

తదితర కంపెనీలు:- బిన్ని 287-50 కార్బరండమ్ 199-50, మద్రాస్ రబ్బర్ 15—12, పారిస్ కన్స్ట్రక్షన్ 8-32, రాలిస్ 134-00, టెక్స్ టూల్స్ 147-50, యునైటెడ్ ప్రొటీన్స్ 33-25, వెస్ట్రన్ ఇండియా ప్లైవుడ్స్ 235-00.

చమురుగింజలు

హైదరాబాద్ మార్కెట్‌లో నేడు వేరుశనగపిండి హాయిరా వ్యాపారం జరగలేదు.

నూనెగింజలు:- వేరుశనగనూనె డిసెంబరువాయిదా 16-16, ఫిబ్రవరి వాయిదా 16 57.

రెడీధరలు:- ఆముదాలు 59-00, ఆముదం 13-00 వేరుశనగలు 69-00, వేరుశనగనూనె 16—31, వేరుశనగ పిండి 28-75.

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య గుప్త

ఫోన్ : 41255

100 కిలో గ్రాముల తూకం

మంగళవారం 19-11-68

సన్న బియ్యం	68—00	80—00
దొడ్డు బియ్యం	56—00	58—00
గొట్టెబియ్యం	52-00	54-00
అక్కులు	57—00	06—40
19 నెం బి.	57—00	60—00
ఢిల్లీ పోగాలు	—	—
తెల్ల జొన్నలు	42—00	48—00
చట్టి జొన్నలు	30—00	37—00
పచ్చ	31—00	33—00
పసుపు	153—0	175—00
పెద్ద కందులు	64—00	72—00
ఎర్ర కందులు	57—00	64—00
పెసలు కొ.	44—00	52—50
మినుములు	58—00	64—00
సెనగలు	51—00	58—00
ఉలవలు	28—00	29—00
బెల్లం	54—00	85—00
మిర్చి	90—00	250—0
చింతపండు	40—00	75—00
ఉల్లిగడ్డ	24—00	32—00
గోధుమలు	55—00	64—00
మక్కగోధుమలు	54—00	56—00
కుమసలు	44—00	47—00
నువ్వులు	85—00	110—0
యిలాతివలుదు	60—00	70—00
పెరయిలాకి	105—00	115—00
ఆముదాలు	90—00	60—00
పత్తిగింజలు	59—00	60—00
నూనె	16—25	
పెద్ద కందిపప్పు	92—00	95—00
చిన్న కందిపప్పు	86—00	88—00
మినప పప్పు	80—00	84—00
పెసర పప్పు	64—00	66—00
సెనగ పప్పు	57—00	63—00
పరిపెసెనగ పప్పు	80—00	61—00
లంక పప్పు	53—00	—
దనియాలు	82—00	88—00
ఇలాతికాయ	54—00	60—00

బొంబాయి మార్కెట్

మంగళవారం 19.11-68

బులియన్ వెండి	236—00
రాగితుక్కు	592—00
సీసం	215—00
తగిరం	328—00
పుదీన	95—00
పాదరసం	2250
కర్పూరం	29—00
లవంగాలు	255—00

నూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దది	42—00
నిజాం	42-75
కోరమాండల్ రెడి	44—00
అవిసె పెద్ది	87—62
చిన్నది	83—00
ఆముదాలు (మద్రాసు)	32—87
" పెద్దది	32—00
వేరుశ నూనె రెడి	16—95
అవిసె	15—10
ఆముదం (మద్రాసు రకం)	15—60
" (రెండవరకం)	13—65
కర్పూరాలు	154—00
కొబ్బరిమాడ	29—25

కుటుంబ నియంత్రణపై ప్రచారానికి ప్రోత్సాహం

ఉత్తమచిత్రానికి 25వేలబహుమతి ఇవ్వాలని ప్రభుత్వనిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 19

1968లో ప్రదర్శనకు ఎగిన పగా ఆమోదంపొందే చలనచిత్రాలలో కుటుంబనియంత్రణకు సంబంధించిన ఉత్తమచిత్రానికి రూ 25,000 నగదు బహుమతి యివ్వాలని భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు, ఆరోగ్యమంత్రిత్వశాఖ తరఫున పత్రికాప్రకటన జారీచేసింది. చిత్రనిర్మాతకు రూ. 20,000, దర్శకునకు రూ 5,000యిస్తారు. 1964-65లో ప్రదర్శనకు ఆమోదంపొందే చిత్రాలలో కూడా ఈఅంశానికి సంబంధించిన ఉత్తమమైనవారికి బహుమతులు యివ్వాలని తలంచారు

రేడియో, సమాచార మంత్రిత్వశాఖ చేయిస్తున్న ప్రభుత్వ బహుమతులను పొందటానికి అర్హతగలిగినట్టిచిత్రాలనూ, లేదా ఈ బహుమతి పొందటానికి గాను ఈ పోటికి పంపెముందు 12 వారాలపాటు ప్రదర్శించిన చిత్రాలనూ మాత్రమే ఈ బహుమతి ప్రదానానికి యోగ్యమైనవి. చిత్రానికి తగిన విశిష్టతా ప్రచారదారా ఉండేటట్టు చేయటానికి ఈ పరతు పెట్టారు.

ఈ బహుమతిని, ప్రభుత్వ బహుమతులనూ నిర్ణయించడం కోసం, చలనచిత్రాలను పంపమనికోరుతూ రేడియో సమాచార మంత్రిత్వశాఖ ఒక ప్రకటన చేస్తుంది ఇలా పోటికి పంపిన చిత్రాలను శాఖల వారీగా బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాలలోని ప్రాంతీయ సంఘాలు పరిశీలిస్తాయి. ప్రభుత్వ బహుమతుల గురించి ఆలోచించే కేంద్ర సంఘం సిఫారసును పరించి తుదిఎన్నిక జరుగుతుంది. ప్రభుత్వ బహుమతులను యివ్వటానికి రేడియో సమాచార మంత్రిత్వశాఖ యేర్పాటు చేసే కార్యక్రమం పండగవంలోనే ఈ బహుమతులను కూడా బహూకరిస్తారు.

జంట నగరాలలో పెరటితోటల అభివృద్ధి

హైదరాబాద్, నవంబర్ 19

1968-64 సం. కాలానికి హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో పెరటి తోటల పెంపకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకువేసింది. తమ తమ పెరటితోటలలో సాధ్యమైనంత ఎక్కువగా తమకు కావలసిన కాయగూరలను పండించడానికి, తద్వారా ఆదికాహారోత్పత్తికి కారణమై జాతీయ అత్యయిక పరిస్థితిలో, దేశ సంసిద్ధతలో దేశానికి సహాయపడేందుకై ఉత్సాహంగా పాల్గొనేటట్టు ప్రజలను ప్రోత్సహించడమే యీ పథకం యొక్క ముఖ్యోద్దేశం.

ఈ ప్రయత్నం ఫలప్రదంకావడానికి ప్రతిపెరటి తోటకు ఉచితంగా 1 రూ. ఖరీదు చేసే విత్తనాలను, మొక్కలను: 2 రూ. ఖరీదు చేసే క్రిమి సంహారక మందులను, ఉచిత సలహాలను వ్యవసాయశాఖ అందజేస్తుంది.

ఈపథకం అందజేస్తున్న సౌకర్యాలను జంటనగరాల ప్రజలు ఉపయోగించుకోవలసిందిగా వ్యవసాయశాఖ కోరుతున్నది. పెరటితోటలను పెంచదలచుకున్నవారు యిక్కడ తెలియజేసిన విషయాలపై పూర్తి సమాచారాన్ని యిస్తూ ఒక దరఖాస్తును వ్యవసాయశాఖకు పంపించవలెను. తండ్రిపేరును తెలియబరుస్తూ అభ్యర్థి పూర్తిపేరు. పెరటితోట పెంచుకున్న ప్రదేశపు అడ్రెసు, స్థలపైశాల్యం.

చీడలవల్ల పంటలకు ప్రతియేటా వెయ్యికోట్లు నష్టం

న్యూఢిల్లీ, నవంబర్ 19 (పి. టి. ఐ)

దేశంలో పంటలకు చీడ తెగుళ్ళు పట్టడంవల్ల, యితరత్రా జంతువులవల్ల సాలీనా కలుగుతున్న నష్టం వెయ్యికోట్ల రూపాయలని అంచనా వేశారని లోక్‌సభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో తెలియచేశారు

పంటలను రక్షించ వలసిన కార్యత ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాలదనీ వ్యవసాయ శాఖామంత్రి శ్రీ రావు సుభాగ్ సింగ్ శ్రీ బాబు తెలియచేశారు.

వ్యవసాయ రంగంలో ఉపయోగిస్తున్నారు. 1961వ సంవత్సరంలో 7 కోట్ల రూపాయల విలువల తెగుళ్ళ నివారణ మందులను, 1962వ సంవత్సరంలో 7 1/2 కోట్ల రూపాయల మందులను తయారు చేశారని యీ మందులను ఉపయోగించటానికి సుమారు కోటి రూపాయల విలువల పరికరాలు దేశంలో తయారుచేసి ప్రతిచోటా దేశంలోనే విక్రయిస్తున్నారని ఆయన చెప్పారు

సిలోన్ అసెంబ్లీ ఆహ్వానాల సభ్యురాలి రాజీనామా

కొలంబో, నవంబర్ 19 (పిటిఐ)

చైనా విదేశాంగ విధానాల ప్రచారకురాలని పేరు పొందిన శ్రీమతి కేశగుణ వర్దన్ ప్రెస్ కమిషన్ సభ్యత్వానికి రాజీనామా చేశారు పత్రికలు తనపై అకారణంగా, అసందర్భంగా దుష్ప్రచారం పోయడ వల్ల తాను చర్య తీసుకొంటున్నట్టు ఆమె ప్రకటించారు.

శ్రీమతి గుణవర్దనకు అత్యంత సన్నిహితుడైన మరో వ్యక్తి శ్రీ యస్. దస్సాయ్ వాల్పొత ప్రెస్ కమిషన్‌లో సభ్యులుగా ఉన్నందుకు పత్రికలు, ప్రతిపక్షం అభ్యంతరం తెలిపాయి.

అమెరికా సహాయం స్వీకరించరాదని కాంబోడియా నిర్ణయం

సైగాన్ నవంబర్ 19 (ఎ.ఎ.పి)

కాంబోడియా అధ్యక్షుడు నరోడమ్ సిహనౌక ఏర్పాటుచేసిన పార్టీ మంత్రుల వ్యవస్థ సమావేశం, కాంబోడియాకు అమెరికా ఆర్థిక సహాయాన్ని పరిత్యజించాలని నిర్ణయించింది.

రాయబార కార్యాలయాలలోని తమ సిబ్బందిని "వ్యవస్థ కాంబోడియా" ఉద్యమాన్ని అణచివేయడానికి పంపుతున్నారనే నెపంతో అమెరికా సిహనౌక కొరకుగా, యీ చర్య మంచిదని ఆమోదించారు.

ఇండోనీషియా మలేసియాల మధ్య రాజీసాధన

తమ పర్యటన లక్ష్యమని జపాన్ మంత్రి వివరణ

కౌలాలంపూర్, నవంబర్ 19 (పి. టి. ఐ)

మలేసియా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్, ఇండోనీషియా ప్రెసిడెంట్ సుకర్నోల మధ్యన అనుకూల్యతను ఏర్పరచటమే ప్రస్తుతపు ఆగ్నేయ ఆసియా పర్యటనోద్దేశ్యమని యివ్వాళ జపాన్ దేశపు డిప్యూటీ విదేశాంగమంత్రి శ్రీ టకియో ఓజా చెప్పారు.

కౌలాలంపూర్‌లో 48 గంటలు పర్యటించి యివ్వాళ ఉదయం టోకియోకు తిరిగివచ్చిన శ్రీ ఓజా, మలేసియా ఇండోనీషియాల మధ్యన రాయబారం జరపదలచినట్లు, థాయిలాండ్ విదేశాంగ మంత్రి శ్రీ థనత్ ఖోమన్, మలేసియా ఫిలిప్పైయిన్స్ మధ్యన దౌత్యసంబంధాలు పునరుద్ధరించటానికి కృషి చేయబూనినట్లు తెలిపారు.

జకార్తాలో ఐదు సంవత్సరాల కాలం జపాన్ రాయబారిగా పనిచేసిన శ్రీ ఓజాకు ప్రెసిడెంట్ సుకర్నోతో సన్నిహిత మైత్రి వుందని ఆయన తెలుపుతున్నారు. ఇటీవల కౌలాలంపూర్‌లో పర్యటించిన, విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో, ఈప్రాంతంలోని వర్ధిలు తొలగాలని ఆశిస్తున్న జపాన్ అభీష్టం నెరవేరుతుందని చెప్పారు. రాయబారిగా తాను చేసే చివ్రమ కృషి ఫలప్రదం కాగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తీకరించారు.

ముదిరాజవాడ ఆటల పోటీలు

ముదిరాజవాడ, నవంబర్ 9

ఈ నెల 14వ తేదీన నిజామాబాదు ముదిరాజ్ సంఘం వారు అర్థరాత్రి పిల్లల ఆట పోటీలు నిర్వహించబడినవి, నేడు ఉదయము జరిగిన ఆటల పోటీలలో పిల్లలు సంతోషంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సాయంత్రము కబడ్డీ ఆటలు జరిగినవి సాయంత్రము జరిగిన సభకు శ్రీ వి నరసింహులు అధ్యక్షత వహించారు. మొదట అధ్యక్షులు శ్రీ నెహ్రూగారి పటానికి పూలమాల సమర్పించారు. అధ్యక్షులు తమ ప్రసంగంలో నెహ్రూ జయంతి నాడు పిల్లల ఆటల పోటీలు జరపడం చాల సంతోషకరమని శ్రీ నెహ్రూగారికి భగవంతుడు దీర్ఘాయురారోగ్యములు ప్రసాదించవలసినదిగా కొరుచున్నానని" అన్నారు. శ్రీ రాములు రిపోర్టు చదివారు. ఆటల పోటీలలో గెలుపొందిన బాలురకు అధ్యక్షుల ద్వారా బహుమతులు వంచిపెట్టబడినవి.

కార్యదర్శి శ్రీ నరసింహులు సంఘము తరపున హాజరైన వారందరికి కృతజ్ఞతాభివందనము తెలిపినారు తరువాత పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడినవి జాతీయగీతముతో సభ ముగిసిన తర్వాత "జాతా నెహ్రూ జిందాబాద్" అను పిల్లల జయధ్వనులు మిన్నుముట్టాయి.

సప్త సప్తాహ మహోత్సవం

రాజాలి నవంబర్ 19

అనేకబోట్ల సప్

"అధికోత్పత్తి పథకాలు ఫలించేవరకు చక్కెర కొరత తప్పదు"

ఆహారశాఖ ఉప మంత్రి శ్రీ థామస్ ప్రకటన

న్యూఢిల్లీ నవంబర్ 19 (పి.టి.ఐ)

అధికోత్పత్తి పథకాలు ఫలించేవరకు దేశంలో చక్కెర కొరత తప్పదని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ డిప్యూటీమంత్రి శ్రీ వి. యం. థామస్ ప్రకటించారు.

చక్కెర, బెల్లం, చెరకుధరలపై సవరణ 18 పేజీల ప్రకటనదేస్తూ ఇదివరకు ఆశించిన దానికంటే ప్రస్తుత ఉత్పత్తి పరిస్థితి ప్రోత్సాహకరంగానే ఉందని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు

ఉత్పత్తి పెరుగుదల ధోరణిస్థిరపడితే తప్ప రాష్ట్రాలకు విడుదల చేస్తున్న చక్కెరకోటాలు హెచ్చించడం అసంభవమని ఆయన స్పష్టంగా ప్రకటించారు.

కొనుగోలు ధరలకు చక్కెర సరఫరా ముఖ్యంగా దీపావళి సందర్భంగా చక్కెర వంపిణీపై సభ్యులువేసిన ప్రశ్నలకు సమాధానాలిచ్చిన తరువాత శ్రీ థామస్ ఈ ప్రకటన చేశారు పరిస్థితులు అనుకూలపడడంతోటే చక్కెర అదనపు నిలువచేసిపెట్టాలనిప్రభుత్వం నిర్ణయించుకొన్నదని కూడా ఆయన తెలిపారు

1962-63 సంవత్సరంలో 10 లక్షల టన్నుల ప్రారంభశిల్ప ఉన్నప్పటికీ దుర్భరపరిస్థితి ఉత్పత్తి బాగా పడిపోయిందని ఎగుమతి చేయడం అత్యవసరమైనది కనుక అవసరాలకు సరిపోను సరఫరా చేయడం సాధ్యపడ డంలేదని శ్రీ థామస్ తమ వాదనలో పేర్కొన్నారు ఈ పరిస్థితులలో సరఫరా మామూలు పరిస్థితిలో సాగుతుందని ఆశించడం నిరర్థకమే కాగలదని ఆయన అన్నారు

చక్కెర కొరతత్యాన్ని పంపిణీకార్యక్రమాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే విషయంపై ప్రశ్నించగా సహకార సంఘాలద్వారా పంపిణీ చేయించడం మంచిదని రాష్ట్రాలకు సూచించడం మైనదని శ్రీ థామస్ అన్నారు.

ఇంకాలాలామంది సభ్యులు ప్రశ్నలు వేయడానికి అనుమతి కోరగా చక్కెర పరిస్థితిపై చర్చలకు అనుమతించగలనని లేదీ తరువాత ప్రకటించగలనని స్పీకర్ శ్రీ హుకమ్‌సింగ్ చెప్పారు.

అంతకుముందు సభ్యులువేసిన ప్రశ్నలకు జవాబులిచ్చుతూ ఇంతవరకు 87 చక్కెరఫ్యాక్టరీలు పని ప్రారంభించాయనీ, గతసంవత్సరం కంటే ఈ సంఖ్య హెచ్చుగాఉందని 63-64 సంవత్సరం తరగల్లా ఉత్పత్తి అత్యం వెరవేరే అవకాశాలు కన్పిస్తున్నాయని శ్రీ థామస్ అన్నారు.

దీపావళి పండుగరోజు ఉత్తరప్రదేశ్ అంతటా మార్కెట్లోనుండి చక్కెరఅంతర్ధానమైపోయినమాట నిజంకాదా అని శ్రీ ధుస్. యం జెనర్జీ ప్రశ్నించారు ఆదాయాల ప్రాతిపదికపై చక్కెర లేవీ నిర్ణయం అమలు పరచే యు. పి. ప్రభుత్వవైఖరానికి కేంద్రంఆమోదముద్ర వేసిందా లేదా అని కూడా ఆయన ప్రశ్నించారు

కేంద్ర ప్రభుత్వం యు.పి. ప్రభుత్వానికి ఎట్టి ఆదేశాలూ పంపలేదని, చక్కెర పంపిణీ రాష్ట్రానికే వదలి వేయడం జరిగిందని, ఇచ్చవచ్చిన చర్యలు గైకొనడానికి రాష్ట్రాలకు స్వేచ్ఛ ఉందని థామస్ అన్నారు

కలకత్తాలో చక్కెర ధర చాలా ఎక్కువగా ఉంది ఈ ధర రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందా లేక కేంద్ర ప్రభుత్వమా అని శ్రీమతి రేణు చక్రవర్తి అడిగారు

కొనుగోలు ధర ఎక్స్‌ఫ్యాక్టరీ ధర రవాణా ఖర్చులు, హోల్ సేలరు లాభం అన్నీ కలిపి ధర నిర్ణయం జరిగిందని శ్రీ థామస్ జవాబు చెప్పారు

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

వేలం ప్రకటన

జియాగూడా గోర్రెల కబేళా నుండి 4-12-1968 నుండి 31-3-64 వరకు రక్తాన్ని సంగ్రహించే హక్కు విక్రయానికి దారుష్షఫాలోని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మెడికల్ ఆఫీసరు కార్యాలయంలో 26-11-1968 మధ్యాహ్నం 2 గంటలకు హెల్త్ మెడికల్ ఆఫీసరు ద్వారా వేలం హక్కు (జరుగుతుందని ఇందుమూలంగా ప్రకటించడమైనది వేలం పాటలో పాల్గొనదలచిన వారువేలు జరిగే తేదీ ముందు 200/- రూపాయలు ధరావతు చెల్లించి పాటలో పాల్గొన వచ్చును

వేళ పాట పరతులు 1968 మార్చి నెలలో ప్రకటించిన సాధారణ వేలం నిబంధనల మాదిరిగానే ఉంటాయి ఆ నిబంధనలు ప్రతిమునిసిపల్ కార్పొరేషన్, కార్యాలయ లోని మార్కెట్లు, కబేళాల విభాగంలో ఆఫీసు పనివేళల్లో కార్యాలయ పని వేళలలో లభించగలదు

కమిషనర్

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

వాల్కాట్ పరారీపై తీర్మానం ఓటుమి

(1వ పేజీ తరువాయి)

ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

పెక్కు నేరాలు చేశాడని అభియోగంలో ఉన్న వాల్కాట్ తనవిమానంలో పరారీ అయాడంటే భద్రతా ఏర్పాట్లే అవి హాస్యాస్పదాలయినట్టనీ, రక్షణా రాష్ట్రపతి "భద్రతా ఏర్పాట్లపట్ల చే ప్రజల ఆందోళనకు" కారణమైందనీ ఈ తీర్మానంలో పేర్కొన్నాడు.

ఈ సంఘటనలో దేశభద్రత ప్రమేయం ఉన్నదనడం సరికాదని హోమ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, రవాణా మంత్రి శ్రీ రాజ్ బహదూర్ ఖండి చారు ఈ సంఘటన జరిగినపుడు వాల్కాట్‌కు భారతీయ స్వేచ్ఛ ఉన్నదనీ, మెజిస్ట్రేటు ఇంజక్షన్ ఉత్తర్వును దిక్కరించి ఆ వ్యక్తి తన విమానంలో పరారీ కావడమొక్కటే అసలువిషయమని వారు అన్నారు

దేశ భద్రత, గూఢచారి వ్యవస్థ, జాతీయ భద్రతా మండలి ఏర్పాటు మొదలైన విషయాలలో సమగ్ర పరిశీలన జరిపేనిమిత్తం ఉన్నతాధికార సంఘాన్ని "ముఖ్యంగా పార్లమెంటుసభ్యులతో" ఏర్పాటు చేయాలని శ్రీనాథ్ పాయ్ అభ్యర్థించారు.

ఈ సంఘటన జరగడానికి బాధ్యులెవరో నిర్ణయించాలనీ, మంత్రి కూడా తమ బాధ్యతను ఒప్పుకోవాలని శ్రీ ఇంద్రజిత్‌గుప్తా (కమ్యూ) అన్నారు

ఆవసంఘ పక్ష నాయకుడు శ్రీ యు. యం త్రివేది, రామ్‌సేవక్ యాదవ్ (సోష), హిమ్మాత్‌సింగ్కా (స్వ), జి జి స్కెల్ (ఇండి) సభ్యులు కూడా ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు

హోమ్, రక్షణ, పౌర విమానయాన శాఖలమధ్య సమన్వయీకరణ సాధించాలనీ, విమానాశ్రయాలవద్ద భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టంచేయాలనీ శ్రీ జి అపిమ్‌అల్వా (కాం) సూచించారు

ఈ సంఘటనను వరయిన దృక్పథంతో పరిశీలి చాలని శ్రీ నందా అన్నారు.

"కొన్ని మంచి విషయాల" పై శ్రీ వాజ్‌పాయ్ "వాగ్దాటి"తో ప్రసంగిస్తే మంచిదని ఆయన అన్నారు.

ఈ తీర్మానంపై చర్చకు శ్రీ రాజ్ బహదూర్ సమాధాన మిస్తుండగా సభ్యులు వలుపార్లు అంతరాయం కలిగించారు.

విమానాశ్రయం భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన సంస్థ కాదనీ, విమానాశ్రయాధికారులుకానీ, పోలీసులుకానీ వాల్కాట్ మ నిరోధించాలక పోయే మార్గాన్ని మంత్రి చెపుతుండగా శ్రీ ముఖర్జీ ఉద్రిక్తుడై "ఇది కేవలం అర్థరహితంగా" ఆక్షేపించారు.

తన విమానంలో తిరిగి ఇంధనం సమకూర్చుకొనడమొక్కటే పరారీకాక మునుపు వాల్కాట్ ఉల్లంఘించిన పౌర విమానయాన నిబంధన అని దర్యాప్తులో తేలినదని శ్రీ రాజ్‌బహదూర్ అన్నారు. పరారీ కావడంతో ఇతర నిబంధనలనుకూడా వాల్కాట్ ఉల్లంఘించినట్టని ఆయన అన్నారు,

నేరస్థులను పట్టి అప్పగించాలని భారత, అమెరికాల మధ్య ఒప్పందం ఉన్నదనీ, కావలాలు అనుగుణ్యమైన చర్యలు గైకొంటామని అమెరికా హామీ ఇచ్చినదనీ ఆయన అన్నారు.

"నేటి వరకూ వాల్కాట్ జాడ తెలియలేద"ని తమకు తెలిపినట్టు ఆయన అన్నారు మంత్రి ఈ మాట అన్నప్పుడు సభ్యులు పక్కున నవ్వారు, వాల్కాట్ పరారీ అయిన విమానం ఇజ్రాయిల్‌లో ఉన్నట్టు తెలిసినదని శ్రీ రాజ్‌బహదూర్ అన్నారు.

పదిహేనుమంది పంజాబ్ కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్

చండీఘర్, నవంబర్ 19

పంజాబ్ కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహకవర్గం నేడు 15మ గురు సభ్యులను తాత్కాలికంగా తొలగించినది. వారిలో తిగిరుబాటు వర్గానికి చెందిన శ్రీ వీరేంద్ర, శ్రీరామ్‌డియార్ ఉన్నారు

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకుగాను వీరిరువురు ఆరేళ్ళపాటు పార్టీ నుండి తొలగించబడ్డారు వీరిని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నుండి లోగడనే తొలగించారు,

జిల్లా కలెక్టర్ల సమావేశానికి సోమవారంనాడు నగరంలోని జూబిలీహాలులో రాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీనగేశ్ ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం. చిత్రంలో ముఖ్యమంత్రి రెవెన్యూమంత్రి కూడా ఉన్నారు.

పంచాయతీ రాజ్యపాలనా సంస్కరణ

(1వ పేజీ తరువాయి)

హామీ నిచ్చారు.

శ్రీ ఎ. ఎస్. కృష్ణప్ప (కమ్యూనిస్టు) బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్షాలు చేసిన పలు సూచనలను బిల్లులో చేర్చినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. మధ్యవర్తిత్వ మండలులు న్యాయ పంచాయతీలు ప్రజా గ్రామ పంచాయతీ విధులు అధికారులు సభ్యత్వాలను మరింత సర్దిష్టంగా నిర్వచించడం అవసరమని, ఎందుకంటే ఒకే పనిని వేర్వేరు సంస్థలో నిర్వహించడంవల్ల కలిగే దుష్పరిణామాలను, ఒక వ్యక్తికాని, కొందరు వ్యక్తులుకాని ఈ మూడింటిపై గుత్తాధికారాలను సంపాదించే ప్రమాదాన్ని నివారించడం అవసరమని అన్నాడు.

న్యాయ, పంచాయతీ సభ్యులను ఓటర్లే ఎన్నుకోవాలనే వారి పదవీకాలం పంచాయతీ సభ్యుల పదవీకాలంతో సమాసంగా అంటే ఒప్పుడు కొరగా నిర్ణయించడానికి యోచిస్తున్నట్టుగా బదులు ఉండాలని ఆయన సూచించారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో పాటు ఒకరికి బదులు మరొకరు ఓటు చేయకుండా నిరోధించడానికి బ్యాలెట్ పత్రాలపై గుర్తులు పెట్టే పద్ధతి కూడా అవలంబించాలని ఆయన కోరారు

సభ్యుని ఉపసంహరించే అధికారం

పంచాయతి కాలపరిమితిని ఐదేళ్ళకు హెచ్చించాలని యోచిస్తున్నారు గనుక పంచాయతి సభ్యుని ఉపసంహరించే అధికారం ఓటర్లకు కల్పించాలని ఆయన సూచించారు.

స్థానికాభివృద్ధి పనుల నిర్వహణ విషయంలో పంచాయతీలకు ఇతోధిక అవకాశాలు కల్పించాలని, అయితే అదేసమయంలో, వాటికి తగినంత మంది ఇంజనీరింగ్ సిబ్బందిని అందజేయడానికి శ్రద్ధవహించాలని ఆయన కోరారు

సామాజిక పనులలోపం గ్రామంలోని ప్రతి వోటరును నిర్బంధంగా పనికి పిలిపించడానికి పంచాయతీ అధ్యక్షునికి ఇవ్వబోతున్న అధికారాలు దుర్వినియోగానికి దారితీసే ప్రమాదం కలదని, అదీగాకుండా అది ప్రజాస్వామ్య సంప్రదాయాలకే విరుద్ధమని శ్రీ కృష్ణ అన్నారు. "నిర్బంధ" అనే పదానికి బదులు "స్వచ్ఛంద" అనే పదాన్ని చేర్చి తత్సంబంధమైన క్లాజును సవరించాలని గ్రామస్థుల సహకారాన్ని, సేవలను పొందడానికి గ్రామ ఫల ద్వారా కృషి జరపాలని ఆయన సూచించారు.

సహకార వ్యవసాయం

సహకార వ్యవసాయం, భూ సంస్కరణలు మొదలగు వాటిపై పంచాయతీలకు బిల్లులో అధికారాలను కల్పించినందుకు సభ్యుడు హర్షాన్ని ప్రకటిస్తూనే వీటికి సంబంధించిన శాసనాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అవసరాలను తిరస్కరిలగా లంటే వాటిని సవరించడం అవసర మన్న అభిప్రాయాన్ని ప్రకటించారు.

కొత్త బిల్లులో హైదరాబాద్ చట్టంలోని అభివృద్ధికరమైన అంశాలను చేర్చి పాతచట్టంలోని అప్రశస్తమైన భాగాలను తొలగించడం జరిగిందని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జె. వెంగళరావు అన్నారు.

తెలంగాణాలో అమలులోఉన్నట్టుగా ఆంధ్రప్రాంతంలో బందెల దొడ్లు పంచాయతీల పరంచేయడం జరుగగలదని ఆయన తన విశ్వాసాన్ని ప్రకటించారు.

కొన్ని గ్రామాలకు కలిపి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమించే అవకాశం కల్పిస్తూ సర్పంచులకు ఆజమాయిషీ అధికారా లివ్వడంవల్ల కొంత వ్యయం పెరిగినా గ్రామాలు క్రమబద్ధతిన అభివృద్ధిచెందడానికి సుస్థిరపరిపాలన సాగడానికి అవకాశ మేర్పడ గలదని ఆయన అన్నారు.

శ్రీ ఏ. వెంకటేశ్వరరావు (సి. డి యల్ యఫ్) మాట్లాడుతూ గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేయకుండా ఉన్నట్లయితే సర్పంచ్ పదవిలో ఉండడానికి అనర్హుడు కాగలడని బిల్లులో స్పష్టగా పేర్కొనడం అవసరమన్నారు. లేనట్లయితే ఏ సర్పంచ్ కూడా గ్రామ సభ ఏర్పాటుచేసి పంచాయతి పరిపాలనా నివేదిక సమర్పించడం తన విధిగా భావించడని ఆయన అన్నారు.

పంచాయితీలకు వ్యతిరేకంగా కేసులు పట్టి న్యాయవాదులను పంచాయితీల సభ్యత్వం నుండి వంచితుల్ని చేయడం చాలా క్లిష్టమైనచర్యఅని బిల్లులో నుండే ఆనిబంధనను తొలగించాలని ఆయన కోరారు. ఇలాంటి అనర్హతల తొలగించే అధికార ప్రభుత్వానికి ఉండడంవల్లవిచక్షణా దృష్టికి దోహద చేయూరే అవకాశ కలదనికూడా ఆయన అన్నారు.

పంచాయితీల యాజమాన్యం నుండి కనీసం పంచాయితీ భూములైనా మినహాయించాలని ఆయనకోరారు.

శ్రీ పి. వెంకటరెడ్డి (కాంగ్రెస్) మాట్లాడుతూ బిల్లు విప్లవకరమైన మార్పును తెచ్చేదిగా ఉందన్నారు ఒక ఏకీకృత గడువులోపల అవిశ్వాసాలు తీసుకురావడాన్ని నిషేధిస్తూ బిల్లులో ఒక నిబంధనను చేర్చాలని ఆయన సూచించారు. ఎన్నికైన ప్రతినిధులను తిరిగి పిలుచుకు రప్పించే పద్ధతి ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను ఆయన వ్యతిరేకించారు.

పోరంబోకు భూములు మొత్తం, డొంకలు, వాగు పోరంబోకులతో సహా పంచాయతీకి అప్పగించాలని కూడా ఆయన సూచించారు. న్యాయ పంచాయితీ ఏర్పాటు సాహసోపేతమైన చర్య అని అని ఎలా పనిచేస్తాయో చూడాలని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ రామచంద్రరావు దేశపాండే మాట్లాడుతూ న్యాయ పంచాయతీలకు సివిల్ క్రిమినల్ కేసుల విచారణాధికారాలి వ్వడంపట్ల తన ఆందోళనను వ్యక్తపరచారు. మున్సిఫ్ మేజస్ట్రేట్ల కంటే కూడా న్యాయ పంచాయతీలకు విస్తృతాధికారాలున్నాయని, సివిల్ జూరిస్ ప్రూడెన్స్, ఎవిడెన్స్ యాక్టును అమలుపరిచే అధికారంకూడా కల్పించడం జరిగిందని, అస్తి యాజమాన్య వివాదాలు పరిష్కరించే అధికారంకూడా ఇచ్చారని అందువల్ల ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడే అధికారంఉందని ప్రభుత్వం ఈ విషయంపై పునః పరిశీలన జరపాలని శ్రీ దేశపాండే అన్నారు.

క్రిమినల్ కేసులలో న్యాయ పంచాయతీల నిమిత్తంలో న్యాయవాదులు హాజరుకావడంపై ఆంక్షవిధించడం నిందితుని ప్రాథమిక హక్కును నిరాకరించడమే కాగలదని ఆయన అన్నారు.

ఎన్నికల వివాదాల విచారణాధికారాలు సివిల్ కోర్టులకు లేకుండా చేయడాన్ని కూడా ఆయన వ్యతిరేకించారు పంచాయితీల ఆమోదం లేనిదే ప్రాసిక్యూషన్లు దాఖలు చేయడానికి వీలుండకూడదని ఆయన అన్నారు. ఈ బిల్లు ద్వారా రాష్ట్ర రాజకీయ వ్యవస్థలో నూతన ప్రయోగం తలపెట్టడం జరుగుతున్నదని, అమలు సవ్యమైన పద్ధతిలో సాగనట్లయితే గ్రామాలలో కొత్తరకం నియంతృత్వం ఏర్పడే ప్రమాదం కలదని శ్రీ దేశపాండే హెచ్చరించారు.

ఆస్తుల మార్పిడిపై పన్ను విధింపువల్ల రైతులు సహకార సంఘాలనుండి అప్పులు తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొనవలసి రాగలదని కూడా ఆయన అన్నారు.

యు. డి. యఫ్. సభ్యుడు శ్రీ జున్నమల్లారెడ్డి మాట్లాడుతూ చిన్న పంచాయతీలలో కూడా మహిళల కోసం కనీసం రెండు స్థానాలైనా ప్రత్యేకించాలని సూచించారు, విడాకుల కేసులు పరిష్కారంచేసే అధికారాలు కూడా న్యాయ పంచాయతీలకు ఉండాలని ఆయన సూచించారు

గ్రామ పంచాయతీలను రద్దు చేయడంలో పక్షపాత వైఖరి ప్రదర్శించడం జరుగుతున్నదని సి. డి. యల్. యఫ్. సభ్యుడు శ్రీ పడాలశ్యామసుందరరావు అన్నారు:

శ్రీ యం. రామగోపాలరెడ్డి (సోషలిస్టు డెమొక్రాట్) మాట్లాడుతూ బిల్లు సరైన ప్రజాస్వామికస్ఫూర్తితో అమలు జరగాలన్నారు. పంచాయితీనిమితులపరిధులను ఇంకా విస్తృతం చేయడం ప్రమాదకరం కాగలదన్నారు. ఇప్పుడున్న ప్రాంతంలోనే సమితులు తమ కార్యవిధులను నిర్వర్తించ లేకపోతున్నాయని ఆయన అన్నారు. వ్యవసాయాభివృద్ధికి దోహదం చేకూరేవిధంగా బిల్లును అమలు పరచడంలో ప్రభుత్వం శ్రద్ధ వహించాలని ఆయనఅన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం కనీసం తమపార్టీమిత్రులను కార్యక్రమాలనైనా అమలు జరిగేట్టు చూచుకోవాలనికూడాఆయనఅన్నారు

గ్రామాధికారులకు పంచాయతీలకు మధ్య సమన్వయ సహకారాలు ఉండాలని యు. డి. యఫ్. సభ్యుడు శ్రీ డి. హెచ్. రామభూషణరావు అన్నారు అవసరమైన గ్రామాధికారులను పంచాయతీలలో అధికారసభ్యులుగానో లేక కోఆప్టెడ్ సభ్యులుగానో తీసుకోవడం మంచిదనికూడా ఆయన సూచించారు.

వ్యవసాయ కార్మికులకు న్యాయం జరగాలంటే వారికోసం కొన్ని స్థానాలను ప్రత్యేకించాలని. అదేవిధంగా మహిళలకు కూడా స్థానాల ప్రత్యేకించు సౌకర్యం ఉండాలని ఆయన కోరారు.

న్యాయ పంచాయితీలకు ఆస్తి పాస్తుల వివాదాల పరిష్కారాధికారాలు ఇవ్వడం వల్ల గ్రామాలలో ముఠాతత్వం విపరీతంగా పెరిగిపోగల అవకాశాలున్నాయని ఆయన అన్నారు

నిరక్షరాస్యులు పంచాయితీల పరం చేయాలని సి డి యల్ యఫ్ సభ్యుడు శ్రీ పాపిరెడ్డి కోరారు

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నన్నపనేని వెంకట్రావు మాట్లాడుతూ సర్పంచ్ పైన విశ్వాసం కోల్పోయినప్పుడు అతన్ని వెనక్కు రప్పించడానికిగాను రీకాల్ హక్కు ఉండాలన్నారు

సర్పంచ్ పైన అవిశ్వాసం ప్రకటించడానికి మామూలు మెజారిటీ చాలునని మూడింట రెండువంతులు మెజారిటీ అనవసరమని ఆయన అన్నారు.

న్యాయవాదుల విషయంలో అనర్హత విధింపు పంచాయతీ సభ్యులుగా ఉన్నప్పుడే అమలు జరగాలికాని అభ్యర్థులుగా ఉన్నప్పుడు కాదని కూడా ఆయన అన్నారు.

చర్చ జరుగుతూండగా సభ రేపు మధ్యాహ్నం 3 గంటలవరకు వాయిదా పడింది.

ఛాగ్లా జీవిత సంగ్రహం

(1వ పేజీ తరువాయి)

కంగా పని చేశారు.

1958లో అమెరికాలో భారతీయ రాయబారిగా నియామకమై 1961 వరకూ ఆయన ఆపదవిలోనే ఉన్నారు 1962 మేనెలలో లండన్‌లో భారత హైకమీషనర్‌గా నియమితులైనారు.

భక్తదర్శన్ జీవిత సంగ్రహం

ఉత్తరప్రదేశ్ గాజీపూర్ జిల్లాలోని బన్సీలో 1912 మార్చి 30వ తేదీన శ్రీ భక్తదర్శన్ జన్మించారు. డెహ్రాడూన్ కళాశాల, విశ్వభారతి, శాంతి నికేతన్, అలహాబాద్ విశ్వవిద్యాలయాలలో ఆయన విద్యాభ్యాసంచేసారు

గర్హ్వాల్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంఘానికి 1939-40 లో ఆయన అధ్యక్షులుగా పని చేసారు 1948-49 లో ఆ జిల్లాబోర్డు అధ్యక్షులుగా ఆయన పని చేసారు గర్హ్వాల్ డెహ్రాడూన్ జిల్లా అభివృద్ధికి అధికారిగా 1949 నుండి 1951 వరకూ ఆయన పనిచేసారు. 1951 లో గర్హ్వాల్ జిల్లా ప్లానింగ్ అఫీసరయ్యారు పార్లమెంటరీ కమిటీ ఆలో ఆయన సభ్యులు.

స్వాతంత్ర్య పోరాటకాలంలో ఆయన పాలుగుసార్లు కారాగార వాసం అనుభవించారు.

విద్యుచ్ఛక్తి వినియోగదారులకు కొత్త సౌకర్యాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 19

విద్యుత్తు వినియోగదార్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను తొలగించడానికై వారికి పెక్కు సౌకర్యాలను కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిబోర్డు నేడుఒక ప్రకటనచేసింది. విద్యుచ్ఛక్తిబోర్డు విద్యుత్తు వినియోగదార్లకు కల్పించిన సౌకర్యాలను గురించి బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నర్సింగరావు నేడు విలేకరులకు వివరించారు నివాసాలలో ఇంటి పనులకు కాకయితరగ్రామ పనుల నిమిత్తం వాడుకొనే విద్యుచ్ఛక్తిని వినియోగాదారుని అభ్యర్థన పై అతని ఖర్చుపై ప్రత్యేక లూప్ పరీక్షమ క్రింద సరఫరా చేయటం జరుగుతుందని బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు చెప్పారు. ఈ వారంలో జరిగిన విద్యుచ్ఛక్తిబోర్డు సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకోవటం జరిగిందని ఆయన తెలిపారు.

పరిశ్రమలకు ఆరు మాసాలవరకు గాని అంతకుపైగా గాని అవసరమయ్యే విద్యుచ్ఛక్తిని సరఫరా చేసినందుకు తాత్కాలిక విద్యుత్తు సరఫరా రేట్ల ప్రకారం కాక మామూలు టారిఫ్ రేట్ల ప్రకారం బాధ్యతవసూలుచేస్తున్నారు.

హెచ్. టి. వాడకం దార్లకు అవసరమయ్యే విద్యుత్తుకు 70 కిలోవాట్ల బిల్లుపరిమితి వర్తించదు.

హెచ్. టి. వినియోగదార్ల విద్యుత్తు వాడకం 80 కిలోవాట్లకు తగ్గి వుంటే హెచ్. టి, టారిఫ్ నుండి ఎల్. టి. టారిఫ్‌కు మార్పుచేసుకొనడానికి వారికి అనుమతి ఇవ్వడానికి విద్యుచ్ఛక్తి బోర్డు నిశ్చయించింది. ఈ అనుమతి ఇవ్వడానికై పేర్కొన్న షరతులను వినియోగదార్లు మన్నించవలసి వుంటుందన్నారాయన పాత ఒడంబడిక రద్దుకు కొత్త ఒడంబడిక చేసుకోడానికి వినియోగదారు నోటీసు యిచ్చినప్పుడు సవరించబడిన టారిఫ్‌లపై జరిగే కొత్త ఒడంబడిక 10 ఏండ్లపాటు అమలులో వుంటుందని శ్రీనర్సింగరావుచెప్పారు.

పాతటారిఫ్ లలోని సీజనల్ లోడ్సు టారిఫ్‌లను పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. మెయిన్ ప్లాంట్‌ను మూసివేసిన నెలలో విద్యుత్తువాడకం ఏమీ లేకుంటే ఒప్పందం ప్రకారం హెచ్. టి. కి రూపాయివంతున నెలకు నిర్ణయించిన అదనపు మొత్తాన్ని వినియోగదారు 12 నెలలకు చెల్లించివుంటే అతనివద్ద వసూలుచేసే విద్యుత్తు వాడకపు చార్జీల బిల్లును ఆ నెలలో తగ్గించటం జరుగుతుందని విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు తెలిపారు.

సీజనల్ టారిఫ్ ప్రయోజనాలను పొందలేరు విద్యుదుత్పత్తి వినియోగదార్లకు కొత్త ఒప్పందాలు జరిగిన మీదట సౌకర్యాలుపొందే అవకాశంలభిస్తుందన్నారు ఎల్. టి వినియోగదార్లు కొత్త ఎగ్రిమెంట్లు చేసుకొనే విషయంలో కల్పించిన సదుపాయాలను విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు తెలియచేసారు. అధికారి శ్రామిక సంస్థల దార్లు హార్స్‌పవర్‌కు తక్కువకాని మోటార్లను వాడుతున్నప్పటికీ విద్యుత్తు అవసరాలు తీరని పక్షంలో ఈ హార్సుపవర్ కన్నా మించిన మోటార్లను వినియోగించుకొనడానికి అనుమతించ బడినారని ఆయన చెప్పారు.

ఇంటి పనుల నిమిత్తం విద్యుత్తును వాడుకొనే వినియోగదార్లకు కొత్త టారిఫ్‌వల్ల దెబ్బ ఏమీ వుండదని శ్రీ జె. వి. నరసింగరావు చెప్పారు. ఇండ్లలో విద్యుత్తును వాడుకొనే వినియోగదార్లలో నూటికి 75 మంది నెలకు 25 యూనిట్లకు మించి విద్యుత్తును వాడుకొనటం లేదన్నారాయన నవరించబడ్డ టారిఫ్‌ల వల్ల వారికి ఇబ్బంది ఏమీ వుండదని ఆయన చెప్పారు.

వీధి దీపాలపై ఉన్న నిషేధాన్ని ప్రస్తావించి ఇది తొలగించబడిందని వీధి దీపాలకు తీసివేసిన బల్బులను తిరిగి వాటికి త్వరలో అమర్చబడుతుందని విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు తెలిపారు. ఈనిషేధం దృష్ట్యాపథులలోఉన్న దీపాలలో ఆయాస్థంభాలకు ఉన్నదీపాల బల్బులను తీసివేసారని, వెన్నెల రాత్రులలో వీధులలోని దీపాలను వెలిగించకుండా ఆర్పివుంచటం జరిగిందని, ఆంధ్రప్రాంతంలో ఈ నిషేధం ఇదివరకే రద్దు అయిందని, ఆయన చెప్పారు, వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్నదని విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు తెలియచేసారు. వీధులలోని దీపాలను వెలిగించని సమయాన విద్యుచ్ఛక్తిబోర్డు నగర కార్పొరేషన్‌కు కొంతవరకు సహాయపడగలదన్నారాయన.

గ్యాస్ టర్బోసెట్టు

హైదరాబాదులో ఏర్పాటు చేయదలచిన రెండు గ్యాస్‌టర్బోసెట్ల నిర్మాణం షెడ్యూల్ ప్రకారం జరుగుతుందనీ వీటిలో ఒకటి వచ్చే నెలలో ఇక్కడికి చేరుతుందని ఆయనచెప్పారు. వచ్చే ఫిబ్రవరి ఆఖరుకు ఏర్పాటుచేయబడుతుందని విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షులు చెప్పారు, ఇది ఏర్పాటైన ఆరు వారాల తర్వాత రెండవదానిని ఏర్పాటు చేస్తారని వివరించారు. ఈ రెండూ విడివిడిగా 10 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే శక్తిని కలిగి వుంటాయని ఆయన తెలిపారు.

కొత్తగూడెం థర్మల్ స్కీం

విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షులు కొత్తగూడెం థర్మల్ స్కీం గురించి ప్రస్తావించి ఈ పథకం క్రింద ఏర్పాటయ్యే మొదటి యూనిట్ లో 60 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి అవుతుందని అంచనా వేసారన్నారు.

పరిపాలనా సామర్థ్యంపై శాశ్వత తనిఖీకి కమిటీ

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 19

పరిపాలనా నిర్వహణ సమర్థవంతంగా జరుగుతూ ఉన్నదోలేదో ఎప్పటికప్పుడు తనిఖీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒక పరిపాలనా సంస్కరణల సంఘాన్ని శాశ్వతప్రతిపదికపై ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో తెలియ జేసారు శ్రీ జి. సి. కొండయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పై విషయాన్ని తెలియచేసారు. పరిపాలనా సామర్థ్యాన్ని ఇతోధికం చేయడానికై రాష్ట్ర ప్రభుత్వంచేసిన సూచనను పురస్కరించుకుని ఉన్నతస్థాయి కమిటీ సిఫారసును అమలుపరించి ఈ సంఘాన్ని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యమంత్రి మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, పరిపాలనా సంస్కరణల సంఘం సూచించిన 75 సిఫారసులలో అనేక సిఫారసులను అమలు చేయడానికి తగు చర్యలు గైకొన్నామని, 16 సిఫారసులను మటుకు ప్రభుత్వం ఇంకా పరిశీలించవలసి ఉన్నదని వివరించారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం అభ్యర్థనను పురస్కరించుకుని ముఖ